# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 22, ఏప్రిల్ 2026 | 16 పేజీలు






## ఉద్యమ నేలపై ఉదయించిన మరో కార్మిక సంఘం

**టిబిజికెఎస్‌గా నామకరణం**

**సింగరేణిలో కొత్త జోష్ నింపుతున్న ఉద్యమ నేతలు**

**ఆవిర్భావ సభకు భారీ ప్రణాళిక**

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త, ఏప్రిల్,21

2వ పేజీలో...

# భూ రికార్డుల్లో.. సువర్ణాధ్యాయం!



**కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్..**

**రాష్ట్రంలో కొత్త శకం**

**భూధార్‌తో రైతు హక్కుకు శాశ్వత భరోసా.. పాలేరు గడ్డపై సంస్కరణల జెండా**

**ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా భూభారతి అమలుకు మంత్రి పొంగులేటి అంకురార్పణ**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : తెలంగాణ రెవెన్యూ చరిత్రలో మంగళవారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న భూ తగాదాలకు చరమగీతం పాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిసర్వే మ్యాప్ ఆధారిత రిజిస్ట్రేషన్‌ఖి ప్రక్రియ పట్టాలెక్కింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కుసుమంచి మండలం నుంచి ఈ విప్లవాత్మక మార్పుకు అంకురార్పణ చేశారు. రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని, ఆ హక్కుకు సర్వే మ్యాప్, భూధార్‌తో రక్షణ కల్పించినప్పుడే రైతు కుటుంబానికి భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

2వ పేజీలో...

# గోపవరం సొసైటీలో.. నాయకులే సీఈవోలు..?




3వ పేజీలో...

కొణిజర్ల, ప్రభాత వార్త

ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొంని, రాజును చేసి అండగా ఉంటామని శపధంచేస్తుంటే.. మరోపక్క అదే రైతులు ఆరుగాలం శ్రమకోర్చి పండించిన మొక్కజొన్న పంటను, ప్రభుత్వానికి అమ్ముదామంటే మాత్రం అడ్డగోలు నిబంధనలకు తోడు, మార్క్ ఫైడ్ ఆధ్వర్యంలో సొసైటీల

**రాజ్యమేలుతున్న అక్రమార్కుల దందా ...?**

**మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారులు ఇష్టారాజ్యం..?**

**నాయకులే సీఈఓల అవతారమెత్తిన వైనం...?**

**వెయిటింగ్ చార్జి పేరుతో అక్రమ వసూళ్లు దందా..?**

**అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు .?**

**గన్నీ సంచులు,లారీల కేటాయింపుల్లో అడుగడుగునా అవకతవకలే..?**

**నాకేం సంబంధం లేదంటున్న సీఈఓ**







## భూ రికార్డుల్లో సువర్ణాధ్యాయం!

**మొదటి పేజీ తరువాయి..**

**మ్యాప్ ఉంటేనే రిజిస్ట్రేషన్.. వివాదాలకు శాశ్వత చెక్**

గతంలో రిజిస్ట్రేషన్ అంటే కేవలం కాగితాల మీద రాసుకునే దస్తావేజులు మాత్రమే ఉండేవి. దీనివల్ల సరిహద్దు వివాదాలు తలెత్తి రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ ఖిభూభారతిఖి చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ సమయంలో ఆ భూమికి సంబంధించిన స్పష్టమైన సర్వే మ్యాప్ (ఎల్ పి ఎం) ఉండటాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని సర్వే నంబర్ 156/ఇ/1 లో గల ఒక ఎకరా నాలుగు గుంటల భూమికి సంబంధించి రాష్ట్రంలోనే తొలి ఖిమ్యాప్ ఆధారితఖి రిజిస్ట్రేషన్ జరిగింది. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన రైతు భాగం కిషన్ రావు తన భూమిని, అదే గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వర్‌రావుకు విక్రయించగా.. తహసీల్దార్ కార్యాలయంలో భూమి హద్దులతో కూడిన మ్యాప్‌ను జతచేసి ప్రక్రియను పూర్తి చేశారు. దీనివల్ల భవిష్యత్తులో పొరుగు రైతులతో వచ్చే సరిహద్దు తగాదాలకు ఇకపై తావుండదు.

**భూమికి విశిష్ట గుర్తింపు.. భూధార్‌తో పక్కా భద్రత**

మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టే, ఇకపై ప్రతి భూకమతానికి ఒక విశిష్టమైన ఖిభూధార్ఖి నెంబర్‌ను ప్రభుత్వం కేటాయిస్తోంది. కూసుమంచిలో జరిగిన ఈ చారిత్రక రిజిస్ట్రేషన్‌కు "795GCHDCUPJ7H0" అనే భూధార్ సంఖ్యను (భూ కమత పటము1) కేటాయించారు. దీనివల్ల భూమి యజమాని వివరాలు, విస్తీర్ణంపై ఎలాంటి సందేహాలకు తావుండదు. యాజమాన్య హక్కులను శాశ్వతంగా నిర్ధారించడమే కాకుండా, ఎవరైనా స్వచ్ఛందంగా తమ ఆస్తుల సర్వే సర్టిఫికేట్ పొందాలనుకుంటే కూడా దరఖాస్తు చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించింది. ఈ విధానం ద్వారా భూ వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకత వస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**ఐదు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్.. దేశానికే దిక్సూచి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ రూపొందించిన ఖిఇంటిగ్రేటెడ్ భూభారతిఖి పోర్టల్‌ను ఈ నెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, నారాయణపేట జిల్లా కోస్గి, రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలాల్లో ఈ కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. పాతకాలపు గొలుసు సర్వేలకు స్వస్తి పలికి, అత్యాధునిక ఖిరోవర్లఖి సహాయంతో కచ్చితమైన కొలతలు తీస్తున్నారు. ఈ వినూత్న విధానం త్వరలోనే దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలవనుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# ఉద్యమ నేలపై ఉదయించిన మరో కార్మిక సంఘం

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త, ఏప్రిల్, 21**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో కీలక భూమిక పోషించిన నాటి టి ఆర్ ఎస్,నేటి బి ఆర్ ఎస్ అనుబంధం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కు ప్రత్యామ్నాయంగా మరో కార్మిక సంఘం తాజా గా పురుడు పోసుకుంది. తెలుగులో చిన్న పదం మార్పుతో ఆంగ్లం లో అదే పిలుపు మారుమోగేలా తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య పేరిట రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న కొత్త సంఘం అతి త్వరలో తన కార్యాచరణ ప్రకటించడానికి సిద్ధం అయ్యింది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో దశాబ్ద కాలం పాటు ఉద్యమ పార్టీ గా కొనసాగిన తెలంగాణ రాష్ట్ర సమితి కి అనుబంధం గా 2003 నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన సంగతి అందరికీ తెలిసిందే.టి బి జి కె ఎస్ గా బొగ్గు గని కార్మికుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపిన సదరు కార్మిక సంఘం అప్పటి వరకు బొగ్గు గనుల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న వామపక్ష కార్మిక సంఘాలను బొగ్గు గనుల్లో ప్రాతినిధ్య కార్మిక సంఘ గుర్తింపు కోసం నిర్వహించిన ప్రత్యక్ష ఎన్నికల్లో కూడా తన ప్రత్యేకతను చాటుకుంది.కార్మిక సంఘ స్థాపన లో వ్యవస్థాపక బాధ్యతలు నిర్వహించిమే కాక చీకటి సూర్యుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడమే తమ ధ్యాయంగా పనిచేసిన వారు నేడు ఆ కార్మిక సంఘ బాధ్యతల నుంచి పక్కకు తప్పుకున్నారు. తప్పుకున్నారు అనే కంటే



FORM C

CERTIFICATE OF REGISTRATION OF TRADE UNIO

No. E-2926

It is hereby certified that the Telangana Boggu Gani Karmika Samakhya, Pragathi Nagar Jangaon has been registered under Indian Trade Unions Act, 1926, this 17th Day of April, 2026

Seal

Additional Registrar of Trade Union WARANGAL

Addl. Registrar of Trade Union
Joint Commissioner of Labo
WARANGAL
Dy. REGISTRAR OF TRADE UN
THE STATE OF ANDHRA P

తప్పించారు అనడమే బావుంటుందేమో. ఉద్యమ పార్టీ టి ఆర్ ఎస్ అధికారంలోకి రావడం లో కూడా నాటి టి బి జి కె ఎస్ నేతలు చేసిన కృషి గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. 2015 లో నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించిన సంఘ వ్యవస్థాపక నేతలకు ఆ వెంటనే సంఘం లో ప్రాతినిధ్యం పూర్తి గా తగ్గి పోయింది. సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసే అర్హత లేని అప్పటి కాంగ్రెస్ అనుబంధ ఐ ఎన్ టి యూ సి తన మద్దతు టి బి జి కె ఎస్ కు అందించి సింగరేణి వ్యాప్తంగా వామపక్ష కార్మిక సంఘాల బలాన్ని గట్టిగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో టి బి జి కె ఎస్ లోకి పెరిగిన భారీ వలసాల్లో ఉద్యమ నేతలు ,సంఘ కీలక బాధ్యులు తమ క్రియాశీల పదవుల్లో ఇమడ లేని పరిస్థితులు దాపురించడం తో 2019 లో రాజీనామాలతో బయటకు వచ్చేశారు. కొంత కాలం పాటు నాటి పరిస్థితులకు అనుగుణంగా బి జె పి అనుబంధ బి ఎం ఎస్ ప్రధాన పదవులతో ఉద్యమ నాయకులకు ఆహ్వానం పలికి నప్పటికి 2021 లో తిరిగి నేతలంతా సొంత గూటికి చేరి గులాబీ జెండా కె జై కొట్టారు. తాజాగా వారి పరిస్థితి కార్మిక సంఘంలో నానాటికి తీసికట్టు అవడం తో పాటు గత ఎన్నికల్లో సత్తా చాటలేక చతికల పడ్డ కార్మిక సంఘానికి ఇక ప్రాతినిధ్యం వహించే కంటే కలిసి వచ్చే వారితో కొత్త సంఘం పెట్టాలనుకున్న తొలితరం ఉద్యమ నేతలు క్షేత్ర స్థాయిలో సింగరేణి వ్యాప్తంగా విస్తృత చర్చలు జరిపి అనేక మంది మద్దతు కూడకట్టుకున్నారు. వలస నేతల ఆధిపత్యం నుంచి సొంత ఎజెండా తో ప్రత్యేక జెండా తో కార్మికుల్లోకి వెళ్లేందుకు తాజాగా కొత్త కార్మిక సంఘాన్ని స్థాపించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య పేరుతో అదే టి బి జి కె ఎస్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించటానికి వచ్చేనెల మొదటి వారంలో అధికారిక ప్రకటన కు సన్నాహాలు జరుగుతున్నాయి. సింగరేణి వ్యాప్తంగా ఈ ప్రకటన ఎన్నో సంచలనాలకు తెరలేపుతుందని పలువురు కార్మిక సంఘ నేతలు భావిస్తున్నారు. కార్మిక సమస్యల సాధనపట్ల అంకిత భావం కలిగిన వ్యక్తులు కొత్త సంఘంలో కీలక బాధ్యతలు తమ భుజస్కంధాలపై మోస్తూ ముందుకు వస్తుండటంతో సింగరేణి కార్మికుల్లో ఎంతో ఆసక్తి నెలకొంది

## అశ్వద్ధామ రెడ్డి పిలుపుతో ఆర్టీసీలో హై టెన్షన్

**ప్రభుత్వం లో మొదలైన అలజడిచర్చల ప్రక్రియ**

**మొదలుపెట్టిన ప్రభుత్వం**

*ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నిన్నటి వరకు జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన సమ్మె నోటీస్ కు ఎటువంటి జవాబు చెప్పని ప్రభుత్వం అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్టు మంగళవారం మధ్యాహ్నం ప్రకటన చేయడంతో అటు యాజమాన్యంలో, ఇటు ప్రభుత్వ ప్రభుత్వంలో అలజడి మొదలైంది. తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే బుధవారం తెల్లవారి జాము నుండి జరిగే ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఎక్కడి బస్సులు అక్కడే ఆపాలని అశ్వద్దామ రెడ్డి నాయకత్వం లోని జేఏసీ పిలుపునివ్వడంతో ప్రభుత్వం చర్చలకు శ్రీకారం చుట్టింది.

ఈ చర్చలు మంగళవారం రాత్రి వరకు జరిగిన ఎటువంటి పురోగతి లేకపోవడంతో కార్మికులు బుధవారం తెల్లవారుజాము నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మరియు అశ్వద్దామ రెడ్డి నాయకత్వలని జాయింట్ యాక్షన్ కమిటీలు తెలియజేశాయి. ఏది ఏమైనా ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లైన 1) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 2) కార్మిక సంఘాలను అనుమతించాలని, 3) 2021, 2025 పిఆర్సీలను వెంటనే ప్రకటించాలని , 4) 2017 పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, 5) రిటైర్ అయిన కార్మికుల ఇవ్వవలసిన ఏరియర్స్ ను గ్రాడ్యుటీని మరియు వారికి రావాల్సిన డిఏ ఏరియాస్ ను వెంటనే చెల్లించాలని, 5) విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ప్రైవేటు విద్యుత్ బస్సులను వెంటనే ఎత్తివేయాలని,

6) కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర అంశాలతో నేడు ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు.

## టిబి ముక్త అభియాన్‌లో భాగంగా ఆరోగ్య శిబిరం

*ఆత్మకూర్ ప్రభాతవార్త ఏప్రిల్ 21*



ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 99 రోజుల ప్రణాళికలో భాగంగా కొత్తగట్టు, మల్కాపేట గ్రామాల్లో క్షయ వ్యాధి నిర్మూలన కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో 56 మంది సాధారణ వైద్య పరీక్షలు చేయించుకోగా, 19 మందికి రక్తపోటు, 10 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. పాత క్షయ రోగులుగా గుర్తించిన 2 మందిని పరిశీలించారు. మొబైల్ ఎక్స్‌రే యంత్రంతో 32 మందికి ఎక్స్‌రేలు తీసి అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యుడు నర్సింగరావు, ఆరోగ్య సహాయకులు ఖలీం, జునేద్, సాంబయ్య పాల్గొన్నారు. గ్రామ సర్పంచులు శ్రీజ, పద్మ, సహాయక నర్సులు యెల్లమ్మ, ఉమ, ఎక్స్‌రే సాంకేతిక నిపుణుడు ప్రభాకర్, కార్యదర్శులు కళ్యాణి, రాజు, ఆశా కార్యకర్తలు లత, నాగమణి, సంధ్యలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ 2026 లో ఫైన్ ప్రభంజనం

*ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో 95.23, 95.22 పర్సన్‌టైల్స్ సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు అందజేయడం జరిగిన ఫైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, అరూరి కవిత, మూగుల రమేష్‌లు సంయుక్తంగా తెలియజేశారు. సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో ఫైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఫైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈ మేయిన్స్, అడ్వాన్స్‌లు మరియు నీట్లలో వారు అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్‌లో అందించడం జరుగుతుందని



M. Prashanthi 95.23 | M. Deekshitha 95.22 | Rupa Sri Lakshmi 94.51 | R. Sourab Varma 94.23

తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పర్సన్‌టైల్ సాధించిన 2. 595.23 (260310378274), 25.95.22 (260310461749), 94.51 (260310231876), 5. !! 94.233 (210831), 3.92.38 (260310551812). 2.592.11 (260310590178), 2. 92.09 (260310265638) 3. 291.44 (260310495024) విద్యార్థులను అభినందించడం జరిగింది. వీరితో పాటుగా 28 మంది విద్యార్థులు 85.0 పర్సెంటైల్ పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ శ్రీ. మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ మరియు మోటివేషన్‌తో సాధారణ విద్యార్థులను కూడా మెరికలు తిరిగి విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలన ఈ విజయాలు సాధించారని వారు పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన మా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలి

*గంగారాం, ఏప్రిల్ 21,ప్రభాతవార్త*

మహా ఉపాధ్యాయుడు కామ్రేడ్ లెలిన్ 156వ జయంతి, సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 22న గంగారం ప్రధానకూడలిలో జరిగే జెండా ఆవిష్కరణ సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ పుల్లన్న కోరారు. మంగళవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ దేశ విముక్తి ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాలకై వర్గరాహిత్య సమాజ నిర్మాణమే లక్ష్యంగా 1969 లో సిపిఐ ఎంఎల్ పుట్టుకొచ్చిందని, దేశంలో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలను కొనసాగిస్తుందని, ఈ పోరాటాలలో ఎందరో అమరులయ్యారని అన్నారు.

# గోపవరం సొసైటీలో.. నాయకులే సీఈవోలు..?

**రాజ్యమేలుతున్న అక్రమార్కుల దందా ...?**

**మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారులు ఇష్టారాజ్యం..?**

**నాయకులే సీఈఓల అవతారమెత్తిన వైనం...?**

**వెయిటింగ్ చార్జి పేరుతో అక్రమ వసూళ్లు దందా..?**

**అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు .?**

**గన్నీ సంచులు,లారీల కేటాయింపుల్లో అడుగడుగునా అవకతవకలే..?**

**నాకేం సంబంధం లేదంటున్న సీఈఓ...**

*కొణిజర్ల ఏప్రిల్ 21 ప్రభాత వార్త :*

ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొంని, రాజును చేసి అండగా ఉంటామని శపధంచేస్తుంటే.. మరోపక్క అదే రైతులు ఆరుగాలం శ్రమకోర్చి పండించిన మొక్కజొన్న పంటను, ప్రభుత్వానికి అమ్ముదామంటే మాత్రం అడ్డగోలు నిబంధనలకు తోడు, మార్క్ ఫైడ్ ఆధ్వర్యంలో సొసైటీల ద్వారా సాగుతున్న కొనుగోలు కేంద్రాల్లో అధికారులు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతుండంతో.. గింజ కాదు కదా బస్తాలు కూడా మిల్లర్లకు తోలుకునే దిక్కు లేకపోవడంతో కష్టజీవులు కునారిల్లుతున్న దుస్థితి నేడు కొణిజర్ల మండలం గోపవరం సొసైటీలో దాపరించింది. యాసంగి సీజన్లో రైతులు మొక్కజొన్న, వరి వేసి, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంట పండించి, ఆశించిన దిగుబడి వచ్చింది.. అట్టి పంటను రైతులు నేరుగా ప్రభుత్వానికి అమ్ముదామంటే 26 క్వింటాల పేరుతో అడ్డగోలు నిబంధనలు పెట్టి, మార్కెట్పేట ఆధ్వర్యంలో సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో భాగంగా కొణిజర్లలో గోపవరం సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతులు మీదుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినా. నాటి నుండి నేటి వరకు జరిగిన కొనుగోలులో తోలుతా గన్నీ సంచులు దొడ్డి దారిలో తరలించారని రైతులు రోడ్డెక్కి ధర్నా చేసినా ఫలితం లేకపోయేసరికి డబ్బులు పెట్టుకొని కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అదో ఇదో తిప్పలపడి సొంత ఖర్చులతో కాటాలు వేయించుకుని బస్తాలకెత్తి, మిల్లర్లకు తరలించడానికి లారీలు దొరక్క పది రోజులు గడుస్తున్నా కానీ..మండలంలోని చిన్న మునగాల, పెద్ద మునగాల, కొణిజర్ల తదితర గ్రామాల్లో రైతులు నానా అవస్థలు పడుతూ.. వికవేళ దొరికినా వెయిటింగ్ చార్జి పేరుతో ఒక్కో బస్తాకి 10 నుండి 20 రూపాయలకు పెంచి, అధికారుల సాక్షి గా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నా పట్టించుకోని వైనం .కాగా రైతులు సొసైటీ సీఈవో, సంబంధిత అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా కానీ సమస్యకు పరిష్కారం చూపకపోవడం గమనార్హం. కాగా మరోపక్క అదే సొసైటీ సీఈవో, లారీ కాంట్రాక్టర్ సాక్షి గా అధికారుల కనుసన్నల్లో, రాజకీయ పలుకుబడి పార్టీల నాయకులతో కుమ్మక్కై అట్టి నాయకులు చెప్పిన వారికే, దొడ్డిదారిలో లారీలు కేటాయిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు అడుగడుగునా పాతరేస్తూ.. సామాన్య పేద కష్టజీవులకు నరకం చూపిస్తున్న దుస్థితి దాపరించింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. మాకంటే వెనకాల కోసి కాటాలు వేసిన రైతులవి లారీలో తరలి వెళ్లాయని..అదేంటని సంబందించిన అధికారులను అడిగితే మాకేం సంబంధం లేదని చెప్పడం శోచనీయం. నేనంటే నేను కాదని, నాకే సంబంధం లేదని, అధికారులు సొసైటీ సీఈవో నిబంధనలకు విరుద్ధంగా చెప్పడం.. దొడ్డిదారిలో లారీలకు అనుమతులు ఇచ్చి, ట్రక్ సీట్లు ఇచ్చి పంపుతున్నట్లు, రైతుల ఆరోపణలతో వివిధ పత్రికల్లో వార్త కథనాలు వస్తున్న, సంబంధిత మార్క్ఫెడ్ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టించకపోవడం గమనార్హం. ఇట్టి విషయమై స్థానిక సొసైటీ సీఈఓ, లారీ కాంట్రాక్టర్ లను వార్త ప్రతినిధి వివరణ కోరగా.. ఒకరునొకరు పోలుపోని సమాధానం చెప్తూ, ఆయా పార్టీల నాయకులకే సర్దుబాటు చేయడం జరుగుతుందని చెప్పడం గమనార్హం. కాగా ఇట్టి గోపవరం సొసైటీలో అసలు సీఈఓ ఉన్నారా లేదా నాయకులే సీఈఓల అవతారమెత్తి.. అధికారులతో కుమ్మక్కై నందిని కాడికి అక్రమాలకు పాల్పడుతున్నారని అనుమానం కలిగేలా నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడడం కోసమేరుపు. ఏదేమైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కొనిజర్ల మండలంలో దాపరించిన రైతు కష్టం పై దృష్టి చారించి, గన్నీ సంచులు లారీలు కేటాయించి, ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు



## ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**మండల బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

రైతుల ఇబ్బందులను, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడు తూరైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముజ్జుగూడెం, గువ్వ లగూడెం, రాయిగూడెం గ్రామాలలో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని ఆయన చెప్పారు. రైతులు పంటను విక్రయించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం రైతుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల కార్యదర్శి యేన్నబోయిన శ్రీను, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, పైనంపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, చెరువుమదారం గ్రామ సర్పంచ్ అమరగాని యల్లయ్య, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ బొడ్డు వసంత, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, శంకరగిరి తండా గ్రామ సర్పంచ్ దీప్లానాయక్, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, షేక్.హుస్సేన్ పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి.!

**ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ.**

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 21 (ప్రభాత వార్త)*

రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష ్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆత్మ కమిటీ చైర్మన్ చావ శివరామకృష్ణ అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఇబ్బందూలను తెలుసుకొని మండలంలో రెండవ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లూథర్ విల్సన్, జెడిఎ పుల్లయ్య, ఏడిఏ సతీష్, ఏవో సీతారాం రెడ్డి, పి.ఎ.సి అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ రెడ్డి, సి ఓ పేరం సత్యనారాయణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్, పిండిప్రోలు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నల్లమల్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.






## డివైండర్ డీకొని నలుగురు యువకులకు తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో డివైండర్ డీకొన్న ఘటన లో నలుగురు యువకులకు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం లోని కొత్తగూడ కు చెందిన నలుగురు యువకులు బైక్ పై మంగళవారం ఖమ్మం నుంచి ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో నేలకొండపల్లి గ్రామ శివారు లోని రింగ్ రోడ్డు వద్దకు రాగానే బైక్ అదుపు తప్పి డివైండర్ ను డీకొట్టింది. దీంతో నలుగురు యువకులకు తీవ్ర గాయాలైయ్యాయి. క్షతగాత్రులలో హరి (20), నాగతరుణ్(18), చరణ్(15), మహేందర్ (15) లు ఉన్నారు. వీరిలో హరి చెయ్యి బాగా దెబ్బతిన్నది. స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లోని ప్రభుత్వ హాస్పిటల్ కు తరిలించారు.



## ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి దుర్మరణం

*పెనుబల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలం మండలపాడు గ్రామంలో మంగళవారం ఉదయం విషాదం చోటు చేసుకుంది. ఇటుకల తయారీ కోసం మట్టి దమ్ము చేస్తూండగా ట్రాక్టర్ తిరగబడి మట్టిలో కూరుకొని పోయి ఇటుక బట్టి యాజమాని పల్లాపు బజారు (57) అక్కడిక్కడే మృతి చెందాడు. మట్టిలో కూరుకొని పోయిన బజారు మృతదేహాన్ని స్థానికులు.. అతి కష్టం మీద బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై వి ఎం బంజర్ ఎస్సై ఎన్ వెంకటేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై పోలీసుల ఉక్కు పాదం

*సారపాక, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో సోమవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని స్టేషన్కు తరలించారు. ఈ ఘటనపై ఎస్ఐ నాగబిక్యం తెలిపిన వివరాల ప్రకారం సారపాక లో బ్రిడ్జి కింద అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ పోలీసులకు చెప్పడంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకొని ఇసుకను అన్లోడ్ చేస్తున్న ఏడు ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదని ఆయన పేర్కొన్నారు.

## పోచమ్మ తల్లి గుడిలో చోరీ...

*రుద్రంపూర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీ పొలిమేరలో ఉన్న స్వయంభుగా కొంగుబంగారమై వెలిసిన పోచమ్మ తల్లిని, ఇలవేల్పుగా కొలుచుకుంటున్నారు ధన్బాద్ గ్రామ ప్రజలు. అయితే ఎంతో పవిత్రమైన, చాలా శక్తివంతమైన గ్రామ దేవత ఆలయాన్ని కొందరు గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి సమయంలో హుండీని పగలగొట్టి, కానుకలను దొంగిలించారు. తదనంతరం అమ్మవారి విగ్రహాన్ని కూడా ధ్వంసం చేశారు. తమ ఊరి పొలిమేర దేవత పోచమ్మ తల్లి దేవాలయాన్ని, ఇంతలా ధ్వంసం చేసి హిందూ తత్వాన్ని, చిన్న చూపు చూసిన వాళ్లని అస్సలు వదలకూడదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం టూ టౌన్ పోలీస్ వారికి సమాచారం ఇచ్చారు.. ఇలా హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ హిందు తత్వాన్ని కించపరుస్తున్న వ్యక్తులను కఠినంగా శిక్షి ంచాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కన్నుల పండుగగా శ్రీఆత్మారాముని కళ్యాణం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం గ్రామంలో వెలిసియున్న శ్రీ ఆత్మారామ చంద్రస్వామి వారి దేవాలయంలో స్వామివారి కళ్యాణం మంగళవారం కన్నుల పండుగగా జరిగింది దేవాలయంలో మంగళవారం ఉదయం నాలుగు గంటల నుండి సుప్రభాత సేవ అభిషేకములు అర్చనలు మూలమూర్తులకు కళ్యాణం నిర్వహించారు అనంతరం 10 గంటలనుండి అభిజిత్ లగ్నంలో శ్రీ ఆత్మా





రామచంద్రస్వామి వారి కళ్యాణం సీతాదేవితో అత్యంత వైభవంగా వేద పండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో కళ్యాణ మండపం భక్తుల నినాదాలతో మారుమ్రోగింది అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యానిర్వహణాధికారి ఎన్ శేషయ్య వేద పండితులు పలువురు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు లక్ష రూపాయల విలువచేసే సామాగ్రి పంపిణీ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామమైన నిమ్మలగూడెం జి పి ఎస్ పాఠశాలలో బ్రహ్మ శ్రీ భోగ లక్ష్మీ నారాయణ రెడ్డి వారి శిష్యుడు కుమార్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల విలువైన విద్యా సామాగ్రిని మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు స్మార్ట్ టీవీ పుస్తకాలు బ్యాగులు షూస్ టేబుల్లు చైర్ లు వాటర్ బాటిల్ స్పోర్ట్ డ్రస్సులు రైస్ ప్లేట్ గ్లాస్ లు తదితర అవసరమైన విద్యా సామాగ్రిని అందజేశారుకార్యక్రమంలో పాల్గొన్న భోగ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్య అనేది ప్రతి మనిషి జీవితాన్ని వెలిగించే దీపమని పేదరికం, ఇబ్బందులు ఎంత ఉన్నా విద్య ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు చదువు ద్వారానే సమాజంలో గౌరవం మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు సింగవరం సర్పంచ్



నూప నాగలక్ష్మి మ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రవి ఉపాధ్యాయులు రుక్మిణి నూప సీతయ్య వార్డు మెంబర్ రాంచిట్టి గ్రామస్తులు శేఖర్ హరి శివ రాజు రాంబాబు నరేందర్ సాయి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థినికి బిఆర్ఎస్ నాయకుల సన్మానం..

**పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 21:**

మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామానికి చెందిన గుండు సురేషశిరీష దంపతుల కుమార్తె గుండు పవిత్ర ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఏం పి సి విభాగంలో 1000 మార్కులకు గాను 989 అత్యధిక మార్కులు సాధించింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర కు తల్లి తండ్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం విద్యార్థిని ఘనంగా



సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, నాయకులు నాసర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, బూర రమేష్, సత్యనారాయణ,సంతోష్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- త్వరలోనే ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తాం**

**- అశ్వాపురం తహశీల్దార్ సూర్య ప్రకాష్**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 21;**

అశ్వాపురం మండలంలోని రామచంద్రాపురం,మల్లెల మడుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అశ్వాపురం తహశీల్దార్ సూర్యప్రకాష్ మంగళవారం సందర్శించారు.కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యాన్ని పరిశీలించి ఒకటి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు హామీ ఇచ్చారు.రైతులు ప్రభుత్వ సూచనలు,సలహాలు పాటించి కొనుగోలు



కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారి శివకుమార్, ఎ వో ఛటర్జీ,నెల్లిపాక సొసైటీ సిఈఒ వెంకట్ సర్పంచ్ లు బూరెడ్డి స్వాతి,మచ్చా నరసింహారావు,రైతులు తోకల వీరయ్య,ఆవుల రవి,మాదిరెడ్డి వెంకట రెడ్డి,తూము రాఘవులు,మానాది వెంకన్న,తూము వెంకన్న,పగడాల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా మా ధ్యేయం

**- మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**

మొండికుంట గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ నీటి సరఫరా కాని ప్రదేశాలను సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ పంచాయతీ కార్యదర్శి సంధ్య పాలకవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు.మొండికుంట మెయిన్ రోడ్డు లోని ఆర్డబ్ల్యూఎస్ మోటార్ నుండి కెవిఆర్ ఫంక్షన్ హాల్ వరకు మెయిన్ రోడ్డుకు ఇరువైపుల ఉన్న గృహాలకు మిషన్ భగీరథ నీరు అందకపోవడంతో ఆ ప్రదేశాలను మంగళవారంఏఈ కిషోర్ తో కలిసి పరిశీలించి ఆ గృహాలకు నీరు సరఫరా కావడానికి ఉన్నటువంటి అవకాశాలను చర్చించారు.ఆ పనులను త్వరలో



పూర్తి చేస్తామని,ప్రతి ఒక్క ఇంటికి సురక్షి త మంచినీరు ఇవ్వటమే తమ ధ్యేయమని సర్పంచ్ మర్రి సంధ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్లమల్ల శివకుమార్ పాలకవర్గ సభ్యులు రామిడి శంబారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహించాలి

**- జిల్లా పంచాయతీ అధికారి సుధీర్ కుమార్**

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**



గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సుధీర్ కుమార్ ఆదేశించారు. మండలంలో మంగళవారం అయన ఆకస్మికంగా పర్యటించారు.ఇ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో రమాదేవి అనే మహిళ తన దుకాణం విషయంలో నష్టపోయానని చేసిన ఫిర్యాదుపై విచారణ నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం సీతంపేట, భూపాలపట్నం గ్రామపంచాయతీలలో పర్యటించి అభివృద్ధి పనులు,రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఖాజా హుస్సేన్, తరుణ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న మణుగూరు ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం పాట

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**

మణుగూరులోని వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడినటువంటి వాహనాలను ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జీ.జనార్దన్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.జానయ్యల ఆదేశాల మేరకు ఈ నెల 23న ఉదయం 11:00 గంటలకు మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ నందు బహిరంగ వేలం పాటను డీపీఏవో భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించబడునని మణుగూరు ఎక్సైజ్ సీఐ ఆర్.రాజిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారు అట్టి వాహన ధరలో 50శాతం డిపాజిట్ చేయాలని ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముందుగా వాహనాలను చూసుకుని వేలం పాటలో పాల్గొనగలరని వేలంపాటలో పాల్గొని వేలంలో వాహనం వచ్చిన తర్వాత అట్టి వాహనం తీసుకోని యెడల అతని యొక్క డిపాజిట్ (జప్తు )చేయడం జరుగుతుందని, ఒకవేళ వేలంపాటలో పాల్గొని వాహనం రాకుంటే వారి డిపాజిట్ వారికి తిరిగి ఇవ్వబడునని ఈ నెల 23 ఉదయం 9:00 నుండి 11:00 గంటల వరకు మాత్రమే వేలంపాటకు దరఖాస్తులు తీసుకోబడతాయని,ఈ వేలం పాటలో వాహనం తీసుకున్నవారు అదే రోజు మొత్తం అమౌంట్ మరియు జీఎస్టీతో కలిపి చెల్లించాలని ఆయన ప్రకటనలో తెలిపారు.

## మాలల జనాభా లెక్కలపై కుట్రలు

**- మాల జన సమితి పినపాక అధ్యక్షులు చెట్టి సురేష్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 21;**

రాష్ట్రంలో మాలల జనాభాను కావాలనే తక్కువగా చూపిస్తూ వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటానికి కుట్రలు జరుగుతున్నాయని మాల జన సమితి జేఏసీ పినపాక నియోజకవర్గం అధ్యక్షులు చెట్టి సురేష్ ఆరోపించారు.వారు అశ్వాపురం మండల కేంద్రంలో మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే వర్గీకరణ ద్వారా మాలల కు విద్య, ఉపాధి అవకాశాలలో తీవ్ర అన్యాయం జరిగిందని తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వే లో కూడా మాలల పట్ల వివక్షత స్పష్టంగా కనిపిస్తుందని వారు విమర్శించారు.2011 జనాభా లెక్కల్లో 17 లక్షలు పైగా ఉన్న మాలల సంఖ్య తాజా సర్వేలో 14 లక్షలకు పడిపోవటం వెనక ప్రభుత్వ ఉద్దేశపూర్వక వైఖరి ఉంది అని అనుమానం వ్యక్తం చేసారు.మాలల ఉప కులాలను విడదీసి లెక్కించడం ద్వారా అసలు జనాభాని తగ్గించి చూపించే ప్రయత్నం చేసారు నేతకానీ,మాలసాలెల, మాల బైండ్ల వంటి కులాలను వేరు చేసి ఇతర గ్రూపులో చేర్చడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని వారు వ్యాఖ్యానించారు. ఈ సర్వే శాస్త్రీయంగా జరగలేదని వెంటనే రీ సర్వే చేపట్టాలని వారు డిమాండ్ చేసారు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో కొంతమంది మాలలు అభివృద్ధి సాధిస్తే అగ్రవర్ణాలు సహించలేక పోతున్నారని ఇంకా మెజార్టీ మాలలు వెనకబడి అంటరానితనాన్ని ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీ లు మంత్రులు ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించకపోవడం చాలా బాధాకరమని మాలల సమాజానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించలేని వారు తమ పదవులకు రాజీనామా చేయాలని కోరారు.మాల విద్యార్థులు మేధావులు ఉద్యోగులు మేల్కొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాలజన సమితి అశ్వాపురం అధ్యక్షులు చెట్టి మనోజ్ కుమార్,మాల మహానాడు జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్,జూపల్లి ధ్రువకుమార్, చెట్టి మల్లేష్, రావుల అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం ఆరోగ్యం మెరుగుపడాలని పూజలు...

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగై త్వరగా కోలుకోవాలని మంగళవారం ఖాసిం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పాల్వంచ లక్ష్మీదేవి పల్లి ఉన్నటువంటి పంచముఖ అభయ ఆంజనేయ స్వామి గుడి తమలపాకులతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నారు అన్నారు. పాల్వంచ జనసేన పట్టణ అధ్యక్షులు వీరబ్రహ్మాం, ఖాసిం భాషా వీర బ్రహ్మం సాయి తేజ బాలాజీ హరీష్ గురు సాయి




దుర్గాప్రసాద్ సారయ్య సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం...

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త: మండలంలోని హమాలీ కాలనీ గ్రామపంచాయతీలో ఎన్నో సంవత్సరాలుగా గుట్టపైన చర్చి రోడ్ రాళ్ల రప్పలతో నడవడానికి ఇబ్బందిగా ఉంది. తాను గెలిచిన వెంటనే సిసి రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చి అన్న మాట ప్రకారం మంగళవారం సిసి రోడ్డు నిర్మాణం కోసం సర్పంచ్ ప్రేమేందర్ నాయక్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి రాజు శంకు స్థాపన చేసారు. వార్డ్ నెంబర్లు కాటా యాకయ్య, వర్స రమణ, తూర్పాటి కవిత, వినోద, రజియ, చింత లక్ష్మీనారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, గ్రామ పెద్దలు మల్లు జ్యోతిబసు, తురుపాటి సారంగపాణి పస్తం సాంబయ్య, కారింగుల సమ్మయ్య, శెట్టిపల్లి ప్రణయ్ పాల్గొన్నారు. గ్రామస్తులు తమ వీధిలో రోడ్లు వేస్తున్నందుకు సర్పంచ్ కి, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు





## సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కళ్యాణి...

**- అభినందలను తెలిపిన పంచాయతీ ప్రజలు**

రుద్రంపూర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



మండలంలోని గౌతమ్ పూర్ పంచాయతీలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా కోసం ఏర్పాటుచేసిన పైప్ లైన్ కారణంగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పైప్ లైన్ కోసం కాలువలు తీసి వాటిని



పూడ్చకుండా వదిలేశాడు. రహదారి పక్కన ప్రమాద భరితంగా కాల్వ ఉండడంతో పంచాయతీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన గౌతమ్ పూర్ సర్పంచ్ సపావత్ కళ్యాణి సురేష్ వెంటనే స్పందించారు. పంచాయతీ ట్రాక్టర్ డోజర్ తో మంగళవారం ప్రమాద భరితంగా ఉన్న కాలువను పూడ్పించారు. రహదారి పక్కన అది కూడా మూలమలుపు వద్ద ప్రమాదభరితంగా ఉన్న కాలువను పూడ్పించి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన సర్పంచ్కు పంచాయతీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## హిందూ సమ్మేళనానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**- విజయవంతానికి పూర్తి మద్దతు హామీ**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త: ఈ నెల 26న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి సమ్మేళనం కమిటీ సభ్యులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమ్మేళనం కార్యక్రమానికి శుభాకాంక్షలు తెలియజేసి, కార్యక్రమం విజయవంతం కావడానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ... హిందూ సమ్మేళనం కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా, హిందూ సమాజ ఐక్యత, ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక విలువల బలోపేతం కోసం నిర్వహించబడుతున్నదని పేర్కొన్నారు. అందువల్ల అన్ని



రాజకీయ పార్టీలకు చెందిన హిందువులందరిని ఈ సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కమిటీ విజ్ఞప్తి చేసింది.

## పోచమ్మ గుడి విగ్రహ ధ్వంసంపై ఫిర్యాదు

**- తగిన చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త: స్థానిక ధన్బాద్ ప్రాంతంలోని పురాతన పోచమ్మ గుడిలోని దేవత విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో పాటు, దేవత చేతిలో ఉన్న త్రిశూలాన్ని కావాలని విరగగొట్టినారు. ఈ ఘటన స్థానిక భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది. అదేవిధంగా, ఇటీవలి కాలంలో కొంతమంది వర్గాలు హిందూ దేవాలయాలపై దాడులు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటువంటి సంఘటనలు మతాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉన్నందున, దీనిని అత్యంత ప్రాముఖ్యంతో పరిగణించాల్సిన అవసరం ఉంది. గుడి ముందు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కూడా పనిచేయకపోవడం అనుమానాస్పదంగా ఉంది. అందువల్ల, భారతీయ జనతా పార్టీ జిల్లా తరఫున మేము వినమ్రంగా



కోరుచున్నామని, ఈ ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టవలెనాని జిల్లా ఎస్పీ రోహిత్ రాజును భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ విధ్వంసానికి పాల్పడిన దుండగులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయాలనీ, నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, గుడి పరిసర ప్రాంతంలో భద్రతా చర్యలను బలోపేతం చేయాలనీ కోరారు.




## క్యాలెండర్ ఆవిష్కరణ...

రుద్రంపూర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



రుద్రంపూర్ ఎస్సీ కాంట్రాక్టర్స్ అధర్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ని ఏరియా జీఎం షాలేం రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ రామకృష్ణ, కాంట్రాక్టర్స్ సిరిసిల్ల రమేష్, సుధాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడవల్లి కృష్ణ పెళ్లి రోజు సందర్భంగా పలువురికి భోజనాలు పంపిణీ

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక రైల్వే స్టేషన్ నందు ప్రజా నాయకుడు జనహృదయ నేత ఎడవల్లి కృష్ణ సుశీల పెళ్లి రోజు సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ గులాం మతీన్ ఆధ్వర్యంలో పలువురికి భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో శాంతయ్య మాట్లాడుతూ... ప్రముఖ విద్యావేత్త లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ నంబర్ రాజకీయ వేత్త నీతి నిజాయితీ పరుడు సేవతత్పరుడు స్నేహశీలి మృదు స్వభావి ఎడవల్లి కృష్ణ సుశీల దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి అమెరికా పర్యటనలో ఉన్న ఎడవల్లి కృష్ణ విజయవంతంగా పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి రావాలని ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమములలో కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మలోత్ లక్ష్మణ్, యూత్ నాయకులు ఫరీద్, లక్ష్మీదేవిపల్లి మండల బిసి నాయకులు వెలిశాల రమేష్, గడ్డిగుట్ట నరేష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి పెళ్లికి ఆర్థిక సహాయం

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** సంపాదనలో ఒక భాగాన్ని పేదవారికి ఇవ్వడం ప్రతి సామర్థ్యమున్న ముస్లింకి విధిగా ఖురాన్ పేర్కొంటుంది. ఇది పేదవారి హక్కుగా భావించబడుతుంది అని జమాతే ఇస్లామిక్ హింద్ సభ్యులు అబ్దుల్ బాషీద్ అన్నారు. మంగళవారం రుద్రంపూర్–రామవరం శాఖ మరియు రామవరం మర్చంట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఓ మానవతా కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం గ్రామానికి చెందిన ఓ పేద ముస్లిం యువతి పెళ్లి కోసం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి రామవరం మర్చంట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జాకీర్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామిక్ హింద్ సభ్యుడు అబ్దుల్ బాషీద్ మాట్లాడుతూ ఖురాన్, హదీస్‌లలో పేదవారికి ఇచ్చిన హక్కులను వివరించారు. ఇస్లాం మతం పేదలను ఆదుకోవాలని, జకాత్, సదఖా రూపంలో సహాయం చేయడం ప్రతి ముస్లింకి విధిగా నిర్దేశించిందని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి తోడ్పాటు అందించడం ద్వారా సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నజీర్, జాకీర్, జమాత్ సభ్యులు ఆలం, రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ముష్టికుంట్లలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్



**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బందారు నరసింహారావు. మంగళవారం ముష్టికుంట్ల సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను చైర్మన్ బందారు నరసింహారావు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సీతయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బోయిన్పల్లి వెంకటేశ్వర్లు, వార్డ్ నెంబర్లు, నాయకులు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రైతన్నలను విస్మరిస్తే పతనం తప్పదు...

- పండిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి...
- 26 క్వింటాలు కొనుగోలు నిబంధన ఎత్తివేయాలి..
- కౌలు రైతు అకౌంట్ మాత్రమే అమల్లోకి తీసుకోవాలి...
- ఖమ్మం - బోనకల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో...
- మూడు గంటలపాటు నిలిచిపోయిన వాహనాలు..
- ప్రభుత్వం తీరూపై మండిపడిన మడుపల్లి



**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 21:**

రైతన్నలను విస్మరించిన ప్రభుత్వాలు చరిత్రలో ఎక్కడ నిలవలేదని పతనమైపోయాయని రైతు సంఘం జిల్లా నాయకులు సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ఆగ్రహం వ్యక్తం చేశారు మండల పరిధిలోని నాగులవంచ ఖమ్మం టు బోనకల్ వెళ్లే ప్రధాన రహదారిపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ ఒక పక్క ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామనీ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని మొక్కుబడిగా కేంద్రాలను ఓపెన్ చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు కేవలం ఒక ఎకరాకు 26 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు .. ప్రస్తుతం రైతు ఎకరాకు 40 నుండి 50 కింటాలు మొక్కజొన్న పండిస్తున్నారు మిగతా మొక్కజొన్నలు ఎవరికి అమ్ముకోవాలో పాలకులు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల వద్ద బస్తాలు లేక రైతులు సొంత డబ్బులతో బస్తాలు కొనుకుంటున్నారని రైతులకు అదనముగ భారం పడుతుందని కొనుగోలు చేసిన మొక్కజొన్నలు రోజులు తరబడి సుమారు 15 రోజుల నుండి 20 రోజుల వరకు కల్లాల్లోనే ఉంటున్నాయని తెలిపారు అధికారులను అడిగితే లారీలు దొరకడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అకాల వర్షాలకు రైతులు పండించిన పంటను కాపాడుకోవడం కోసం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు మొక్కజొన్న కాటాలు వేయకపోవడం వల్ల వేసిన మొక్కజొన్నలు ఎగుమతి చేయకపోవడం వల్ల అకాల వర్షాలకు రైతులకు పంట నష్టం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారని వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి లారీలను తెప్పించి కాటాలు వేసిన మొక్కజొన్నలు ఎగుమతి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మొక్కజొన్న పండించిన ప్రాంతం మదిర నియోజకవర్గము డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన సొంత నియోజకవర్గ రైతుల్ని ఇలా ఇబ్బందులు పాలు చేయడం సరైనది కాదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 26 క్వింటాలు నిబంధన తొలగించి పంట మొత్తం కొనుగోలు చేసే విధంగా మార్క్ఫెడ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు లేని పక్షంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తోటకూరి వెంకట నరసయ్య రైతు సంఘం మండల నాయకులు ఆలస్యం రవి, బల్లి వీరయ్య ,మడుపల్లి కిరణ్ బాబు ఆళ్ల మాదారావు రౌతు అప్పారావు ఓభినబోయిన అచ్చయ్య గడ్డం కోటేశ్వరరావు కూచిపూడి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈసిఆర్ ప్రోగ్రామ్‌లో బాలికల పాఠశాల ఎంపిక

- కలెక్టర్‌చే ప్రశంస పత్రం అందుకున్న ఉపాధ్యాయులు

మధిర ఏప్రిల్ 21 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా నైపుణ్యం పెంపొందేలా అమలు చేస్తున్న ఎవరీ చైల్డ్ రీడ్ ప్రోగ్రాంలో మధిర మండల పరిషత్ బాలికల పాఠశాల ఎంపికైంది. ఈ మేరకు సోమవారం ఖమ్మంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం ఎన్ వెంకయ్య ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రశంస పత్రాన్ని జ్ఞాపకను అందుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక చొరవతో ఎవరి చైల్డ్ రీడ్ ప్రోగ్రామును ప్రవేశపెట్టారని ఈ కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడగలిగేలా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేసారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన స్ఫూర్తితో మా ఉపాధ్యాయ బృందం సహకారంతో ప్రోగ్రాం ను మా పాఠశాలలో గత కొన్ని నెలలుగా విజయవంతంగా అమలు చేసామని తెలిపారు. జిల్లాలో పర్ఫామెన్స్ ప్రదర్శించిన పాఠశాలల్లో తమ పాఠశాల ఉండడం గర్వంగా ఉందన్నారు. మా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.కె.అష్రఫ్ జహ, ఎండి జమీర్ ఫౌజియా లను జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని ఎంఈఓ మురళీ మోహన్ అభినందించినట్లు తెలిపారు.

## విలీన గ్రామాలలో రహదారుల నిర్మాణానికి కృషి చేస్తాం

- మడుపల్లి గ్రామంలో పర్యటించిన చైర్పర్సన్ సామినేని సుజాత

మధిర ఏప్రిల్ 21 ప్రభాతవార్త :





మధిర మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాల్లో రహదారుల విస్తరణతో పాటు మౌలిక వసతుల కల్పనకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి గ్రామంలో మడుపల్లి గ్రామంలో 5 6 7 వార్డుల పరిధిలో అంతర్గత రహదారులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కౌన్సిలర్లు శీలం నర్సిరెడ్డి సమక్షంలో మాట్లాడుతూ మా గ్రామానికి రహదారుల నిర్మాణం తో పాటు మౌలిక వసతుల కల్పనకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు దీనిపై స్పందించిన ఆమె డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని త్వరలోనే అన్ని గ్రామాల్లో అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీగా పర్యావరణ సహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న డంపింగ్ యార్డ్ ఇతర అభివృద్ధి కార్యక్రమాలను కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తో కలిసి ఆమె పరిశీలించారు. డ్రై రిసోర్స్ కన్స్ట్రక్షన్ సెంటర్ (డిఆర్ సి సి)తడి పొడి చెత్త వేరు చేయు మిషన్ సెంటర్ ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, తడి చెత్తను (ఆహార వ్యర్థాలు, కూరగాయల వ్యర్థాలు)సేంద్రీయ ఎరువుగా మార్చి ఈ ఎరువును రైతులకు విక్రయించడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. అలాగే ప్రజల్లో తడి, పొడి చెత్త వేరుచేసి ఇచ్చే పద్ధతిపై శానిటేషన్ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సెక్టోరియల్ అధికారి

- సెక్టోరియల్ అధికారి, ఐటీడీఏ ఈఈ మధుకర్



**చంద్రుగొండ ప్రభాతవార్త :** చంద్రుగొండలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో భోజనశాల, మరుగుదొడ్ల మరమ్మతులకు అత్యవసర నిధులు వెచ్చించి జూన్ 10లోపు మరమ్మతు పనులు పూర్తి చేయిస్తామని సెక్టోరియల్ అధికారి, ఐటీడీఏ ఈఈ మధుకర్ అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలలోని భోజనశాలలో ఫ్లోరింగ్ మరమ్మతు పనులు, మరుగుదొడ్లలో నీళ్లు సరిగా రావటం లేదని, నీటి లీకేజీ సమస్యలను ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీటితో పాటుగా పాఠశాలలో అదనంగా భోజనశాల నిర్మాణం, అదనపు మరుగుదొడ్ల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు తయారు చేసి పంపిస్తామని ఆయన తెలిపారు. ఆయనతోపాటు పాఠశాల ప్రత్యేకాధికారి సునీత ఉన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన పాలమూరి రాజు



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:** ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా పొలమూరి రాజు నియమితులైన సందర్భంగా మంగళవారం మర్యాద పూర్వకంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిశారు. అనంతరం ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, కురం రవి, తిరుమలేష్, వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, శ్రీను, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్...**



**కొత్తగూడెం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, సమయపాలనతో అమలు చేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ఈ ఆర్ వో లు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), సూపర్వైజర్లు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటివరకు సుమారు 70 శాతం ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 30 శాతం పనులను అత్యంత ప్రాధాన్యంతో వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా, పోలింగ్ బూతుల వారీగా మ్యాపింగ్ పురోగతిని సమగ్రంగా విశ్లేషిస్తూ, ప్రతి ప్రాంతంలో పనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మణుగూరు మండలంలో కేవలం 37 శాతం మాత్రమే మ్యాపింగ్ పూర్తవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఆలస్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రాంతంలో ఉద్యోగస్తులు బదిలీ అవ్వడం లేదా వేరొక చోటకి వెళ్లి స్థిరపడటం వంటి కారణాలతో మ్యాపింగ్ ప్రక్రియ ఆలస్యమైందని త్వరితగతిన పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రతి బీఎల్ఓకు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి, వాటి అమలుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు సక్రమంగా పర్యటిస్తూ, ప్రతి గృహానికి చేరుకుని ఖచ్చితమైన వివరాలను సేకరించి మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ శాతం తక్కువగా ఉన్న మండలాలు, పోలింగ్ బూతుల వారీగా ప్రత్యేక దృష్టి సారించి, పనిలో జాప్యానికి గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైన సిబ్బంది, సాంకేతిక లేదా ఇతర సహకారం అవసరమైతే ఆలస్యం చేయకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం తప్పనిసరిగా పాటించాలని, ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి స్థాయిలో డేటా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాధా బైనమా దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఈ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలి

**- ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్లకు సన్మానం**

**- డీఆర్డీఓ, అదనపు కలెక్టర్ విద్యా చందన**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**



ఉపాధి హామీ పథకంలో ఇదే ఉత్సాహంతో మరింత ముందుకు సాగాలని, అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని డిఆర్డిఓ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సూచించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో బెస్ట్ పెర్ఫార్మన్స్ చూపిన ఫీల్డ్ అసిస్టెంట్లకు సోమవారం ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని ఐడిఓసిలోని డిఆర్డిఏ కార్యాలయంలో నిర్వహించారు. సుజాతనగర్ మండలం గరీబుపేట పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ తుప్పురి వెంకన్న, టేకులపల్లి మండలం కొత్తతండా పంచాయితీకి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్ర, అదేవిధంగా బూర్గపాడు మండలం టేకులచెరువు పంచాయతీకి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రాజులను శాలువా కప్పి సన్మానించి నగదు బహుమతిని అందించారు. ఇదే ఉత్సాహంతో పని చేయాలని, ఉపాధి హామీ పథకంలో ఎక్కువ మంది కూలీలు వచ్చేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలని, ప్రజలు ఉదయం 6 గంటల్లోపే పని ప్రదేశాలకు చేరుకొని ఎండ తీవ్రత పెరగకముందే ఇళ్లకు వచ్చేలా కార్యాచరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి విజయ్ భాస్కర్ రెడ్డి, అడిషనల్ పీడీ రవి, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి కేంద్రంలో స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండాలి

**- చలివేంద్రాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు**

**- అధికారులు నిత్యం చలివేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలి**

**- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్**



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** నిర్వహణలో నిరక్ష ్యం వహిస్తే చర్యలకు సిఫారసు చేస్తామని, కార్పొరేషన్ పరిధిలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను అధికారులు నిత్యం పర్యవేక్షి ంచాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో తాగునీటి సరఫరా, చలివేంద్రాల నిర్వహణపై మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిత్యం అందుబాటులో ఉంచాలని, నీటిని అందించే వర్కర్లు చలివేంద్రాల వద్దే ఉండి సేవలు అందించేలా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం పట్టణంలోని 11 ప్రధాన సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రజల అవసరాల దృష్ట్యా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషితో అమృత్ స్కీం కింద మంజూరైన నిధులతో పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి చుక్క నీరు సద్వినియోగం అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## ఎన్నికల హామీమేరకు ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి

**- ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలను ఉధృతం చేస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. నేటి అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న సమ్మెకు సిపిఐ రాష్ట్ర సమితి పక్షాన ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మంగళవారం కొత్తగూడెంలోని ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. కార్మిక సంఘాల గొంతు నొక్కేలా ట్రేడ్ యూనియన్లపై విధించిన ఆంక్షలను ఎత్తివేసి, వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిలిచిపోయిన రెండు వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని, 2013 వేతన సవరణ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. సంస్థ మనుగడ కోసం, ప్రయాణికుల రక్షణ కోసం కొత్త బస్సులు కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్మికులకు పని భద్రత కల్పిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వం సమ్మెను నివారించాలని సూచించారు. కార్మికుల న్యాయమైన కోరికలు తీరే వరకు తమ పోరాటం ఆగదని, సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా రవాణా వ్యవస్థను కాపాడుకోవడానికి కార్మికులు చేస్తున్న ఈ యుద్ధంలో అందరూ కలిసి రావాలని కూనంనేని సాంబశివరావు ఈ సందర్భంగా కోరారు.

## ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం అందుకున్న ఏఎస్ఐ పాపయ్య

**- ఏఎస్పైను అభినందించిన**

**డిఎస్పి, సీఐ, ఎస్ఐలు, తోటి సిబ్బంది**




**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ పోలీసు స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ పాపయ్య కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. మంగళవారం కొత్తగూడెం లోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ చేతుల మీదుగా ఏఎస్ఐ పాపయ్య అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. పోలీస్ శాఖ లో 37 సంవత్సరాలుగా వృత్తి పరంగా ఉత్తమ సేవలు అందించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. చంద్రుగొండ మండలంలో శాంతి భద్రతల తో పాటు, కేసులు పరిష్కారం, పలు సేవా కార్యక్రమాలు చేసారు. పాపయ్య సేవలను గుర్తించిన ఉన్నత అధికారులు ఉత్తమ అవార్డు కు ఎంపిక చేశారు. ఉత్తమ అవార్డు రావడం పట్ల కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి, చంద్రుగొండ, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి, ఎస్సైలు శివరామకృష్ణ, భధావత్ రవి, విజయ్ సింహా రెడ్డి, సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా గోపు రామకృష్ణ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**



కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని బేతాళపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు రామకృష్ణ (ఆర్కే నాయుడు) నియమితులయ్యారు . ఈ మేరకు ఆయన జిల్లా కమిటీ నుంచి నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తొలి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని, ప్రస్తుతం మండల ఓబీసీ సెల్ మండల అధ్యక్షునిగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతేగాక ముందు నుంచి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రధాన అనుచరుడిగా ఉండడంతోపాటు, పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనకు వ్యతిరేకంగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అనేక ఆందోళనలు, పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడిగా మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేశానన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోసిన కార్యకర్తలను పార్టీ రాష్ట్ర నాయకత్వం గుర్తించి డిసిసి కార్యదర్శి పదవి ఇవ్వటం నిజమైన కార్యకర్తలకు దక్కిన గౌరవమన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను గ్రామ గ్రామాన వివరిస్తానన్నారు. తనపై నమ్మకంతో డిసిసి కార్యదర్శిగా నియమించిన టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సహకరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, సీనియర్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జెఈఈ మెయిన్స్‌లో హార్వెస్ట్ అత్యుత్తమ ఫలితాలు

**- విద్యార్థులను అభినందించిన హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్**



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**
దేశవ్యాప్తంగా ఎన్.టి.ఏ వారు నిర్వహించిన జె.యి.యి. మెయిన్స్ 2వ దఫా పరీక్షలలో తమ విద్యార్థినీ, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి, జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం అభినందనీయమని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి అన్నారు. ఈ ఫలితాలలో సి. హెచ్. కృష్ణమాదుర్ 99.93 పర్సంటైల్తో ఆల్ ఇండియా 1145వ ర్యాంకు, జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు. వివిధ కాటగిరీలలో పి. అన్విదా రెడ్డి 99.47 పర్సంటైల్ తో 1059వ ర్యాంక్, ఎల్. లోకేష్ 99.42 పర్సంటైల్ 2187వ ర్యాంకు, బి.సూర్తి 99.31 పర్సంటైల్ 2685వ ర్యాంకు, యం.సాయిచరణ్ 99.29 పర్సంటైల్ 52వ ర్యాంకు, వి.జగత్ 98.71 పర్సంటైల్, 579వ ర్యాంకు, బి.రాంచరణ్ 97.05 పర్సంటైల్ తో, 366వ ర్యాంకు తోపాటు మరెన్నో అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు.కళాశాల నుండి 30 శాతం విద్యార్థిని, విద్యార్థులు అడ్వాన్స్కు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. తమ కళాశాల నుండి భౌతికశాస్త్రంలో 99.99 పర్సెంటైల్, గణితంలో 99.91 పర్సెంటైల్ రసాయనశాస్త్రంలో 99.80 పర్సెంటైల్ సాధించడం జరిగింది. 93.5 అంతకన్నా ఎక్కువ పర్సెంటైల్ 20 మంది విద్యార్థులు సాధించారని తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి, అడ్వాన్స్ పరీక్షలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని అభిలషించారు. క్రమశిక్షణాయుత ప్రణాళిక, నిరంతరం పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర శ్రమ, ఉత్తమ అధ్యాపక బృందం, తల్లిదండ్రుల ప్రోత్సహం ఈ విజయానికి కారణాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## ఓపెన్ కేటగిరిలో న్యూ విజన్‌కు 96వ ర్యాంక్

**- న్యూ విజన్ ప్రభంజనం**

**- హర్షం వ్యక్తం చేసిన న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్**



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**



జేఈఈ మెయిన్ 2026 ఫలితాలలో న్యూ విజన్ సరిక్రొత్త రికార్డ్ 99.996535 పర్సంటైల్ తో, ఓపెన్ కేటగిరిలో తమ కళాశాల నుండి ఏపూరి నిహంత్ 96 వ ర్యాంకు, (ఈ డబ్ల్యూ ఎస్ 9) కేటగిరి ర్యాంకుతో తమ గత రికార్డ్ ని అధిగమించి, సరిక్రొత్త రికార్డు సృష్టించారని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సి. హెచ్.జి.కె. ప్రసాద్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాను అత్యుత్తమ స్థానంలో న్యూ విజన్ విద్యార్థులు నిలబెట్టారు అని చైర్మన్ తెలిపారు. ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో ఏపూరి నిహంత్ 96, రాయపూడి సాత్విక్ కుమార్1370, మారెమళ్ళ లోకేష్1829, వేమూరి రిషి కార్తిక్ 2745, పోట్ల జీవన్ 2863, తూము నాగేందర్4170, తాళ్ళూరి రేవంత్ కుమార్5493, కొమ్మినేని మోక్తిక6287, షేక్ మహ్మద్ రెహాన్ 8110, దీవెల మోహన్8450, మహ్మద్ రిజా సిమ్రా 9650 వంటి ర్యాంకులు న్యూ విజన్ జూనియర్ కళాశాల సాధించిందని తెలిపారు.వివిధ క్యాటగిరిలలో బాణోత్ శ్రీ కరణ్130, రాయపూడి సాత్విక్ కుమార్142, మూడు షరణ్ చౌహాణ్160, మారెమళ్ళ లోకేష్195, జశ్వంత్ నాయక్ అజ్మీర221, గుగులోతు కార్తికేయన్306, పోట్ల జీవన్319, బాణోత్ హారిక 359, గుగులోతు నవీన్458, తూము నాగేందర్ 471, మూడు శివ చరణ్576, కొమ్మినేని మోక్తిక736, మేక హర్షిత్838, లకావత్ గణేష్ 870, కొర్ర మనోహర్ లాల్896, దీవెల మోహన్1048, చెరుకూరి షర్వన్ గోపి 1203, మహ్మద్ రిజా సిమ్రా1212, కనకమేడల రిత్విక్ చౌదరి 1496, చందావత్ జశ్వంత్ నాయక్1762, బండి రతన్ విహార్1801 వంటి మరెన్నో ఉత్తమ ర్యాంకులు న్యూ విజన్ జూనియర్ కళాశాల సాధించిందని తెలిపారు. వివిధ క్యాటగిరిలలో 500 లోపు 11 మంది, 1000 లోపు 16 మంది, 2000 లోపు 22 మంది, 5000 లోపు 40 మంది ర్యాంకులు, న్యూ విజన్ జూనియర్ కళాశాల సాధించిందని తెలిపారు.కేవలం 500 మంది ఎంపీసీ విద్యార్థులలో ఇంతటి భారీ విజయాన్ని అందుకోవడం విద్యార్థుల కృషికి, అధ్యాపకుల శిక్షణకు యాజమాన్యం నిరంతర పర్యవేక్షణకు నిదర్శనమని తెలిపారు.ఐఐటిజేఈఈ, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలలో న్యూ విజన్ కళాశాల విద్యార్థులు ప్రతి ఏట 25 శాతం నుండి 30 శాతం సక్సెస్ రేటుతో ఎంపీసీ, బైపీసీ లలో 600 మంది విద్యార్థులలో కనీసం 125 మంది విద్యార్థులని ఐ ఐ టి, ఎన్ఐటి, నీట్ లలో సీటు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి. హెచ్.జి.కె. ప్రసాద్, అకడమిక్ డైరక్టర్ శ్రీ సి.హెచ్. కార్తీక్, డైరక్టర్ సి.హెచ్. గోపిచంద్, కళాశాల డీన్ శ్రీధర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపకబృందం పాల్గొని అభినందించారు.

## జేఈఈ మెయిన్స్‌లో కృష్ణవేణికి ర్యాంకుల పంట

**– ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు హర్షం**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** జేఈఈ మెయిన్స్ లో



2026 ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు. ఆల్ ఇండియా స్థాయిలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఏ. శిశిర్ సాయి. 1355,ఈ. హర్షిత్3311, వి.ఎస్.ఎస్ లక్ష్మి4513, ఏ. మోక్షిత సాయి 5144 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వర , యార్లగడ్డ వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ కేటగిరి విభాగంలో డి. అలేఖ్య 41,కె స్టాన్లీ చరణ్59, టి.సంతోష్ కుమార్360, వి.ఎస్.ఎస్ లక్షి మ్529,సి హెచ్ . శైలజ 559, ఏ. మోక్షి త సాయి609, బి సంతోష్ 1259, ఏ చరణ్ 1891,బి. కార్తీక్ 2016, అఖిల్ 2803, గణేష్ 3059, సింధు 3362, చరణ్ తేజ్ 3598, చైతన్య లహరి 3659, వెంకటేశ్వర్లు 4022, డి. రామాద్రి4529,బి. అరవింద్5535, బి సిద్దు 5674, హెచ్.జగదీష్5958... ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ , ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో రెజొనెన్స్ కు జాతీయస్థాయి ర్యాంకులు

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** జె ఇ ఇ మెయిన్స్



ఫలితాలలో రెజొనెన్స్ కు జాతీయస్థాయి ర్యాంకులు లభించాయి. ఎల్. రామ్ మోహన్ రెడ్డి 99.12 శాతం, ఎం మోక్షి త 97.25, నికిత్ 96.53 , లహరి 95.46 శాతం, భరత్ చంద్ర 93.76 శాతం, వర్షిని 93.61 శాతం , మేఘనాథ్ 92.67 శాతం, హేమంత్90.11 పర్శంటైల్ సాధించారు. జేఈఈ మెయిన్స్ లో వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా ర్యాంకు సి. హెచ్. యశ్విత 885, కె. అఖిల్ 959, శ్రీవర్షిణి 967, పి. జోషిత 1173, మేఘనాధ్ 1178,డి. సంతోష్ 1654 సాధించారు.ఈ సంధర్భంగా డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె. శ్రీధర్రావు మాట్లాడుతూ.. ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, భోదనానుభవం కలిగిన మేనేజ్ మెంట్ ఈ విజయానికి కారణమని అన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సతీష్ , భాస్కర్రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## జేఈఈ మెయిన్స్ లో స్టెమ్‌స్పార్క్ అఖండ ఫలితాలు

**- ఆల్ ఇండియా 393 ర్యాంకు రావటం పట్ల స్టెమ్‌స్పార్క్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు హర్షం**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా 393వ ర్యాంక్ సాధించి మొదటి బ్యాచ్‌తోనే సంచలన విజయాలతో ప్రభంజనం సృష్టించారు. ఐ ఐ టి, ఎన్ఐటి వంటి ప్రతిష్మాత్మక సీట్ల సాధనే లక్ష్యంగా స్థాపించిన స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ 75 మంది పరిమిత విద్యార్థులతో మొదటి ప్రయత్నంలోనే మొదటి బ్యాచ్‌తో ప్రతిష్మాత్మక జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో అఖండ విజయాలను సాధించింది. బి.అవినాష్ ఆల్ ఇండియా 393వ ర్యాంకు, జి.అంజలి (2055), బి.జ్ఞానశ్రీ (3069), సి.హెచ్. వెంకట సాయి పవన్ (6843), ఆర్.సాయిచరణ్(11927), బి.ప్రవీణ్ (12198), జి.నాగకార్తికేయ (17246), జి.పావణి (18554)తో పాటు 13 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ అండ్ అడ్వాన్స్ కి అర్హత సాధించారు.
ఈ అభినందన కార్యక్రమములో స్టెమ్‌స్పార్క్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ "పోటీ పరీక్షలలో విజయమే లక్ష్యంగా" కళాశాలను స్థాపించి సామాన్య విద్యార్థులతో కూడా అసామాన్య ఫలితాలను సాధించామని తెలియజేస్తూ ఆల్ ఇండియా 393వ ర్యాంక్ సాధించిన బి.అవినాష్ అడ్వాన్స్‌కు అర్హత సాధించిన విద్యార్థులను అభినందించారు. పరిమిత విద్యార్థులతో అపరిమిత ఐ.ఐ.టి., యన్.ఐ.టి.ర్యాంకులను సాధించి తల్లిదండ్రుల ఆశయాలు, విద్యార్థుల లక్ష్యాలను సాధించడానికి స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ నిరంతర పర్యవేక్షణ, అద్భుత ప్రణాళికలతో ఒత్తిడి లేకుండా ప్రతి స్టూడెంట్‌ను విజయతీరాలకు చేర్చుటకు అకుంఠిత దీక్షతో కృషి చేస్తామని తెలియజేసి విద్యార్థులకు, జేఈఈ మెయిన్స్ అండ్ అడ్వాన్సుడ్ టీమ్‌కు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని, విద్యార్థులను అభినందిచారు.

## శ్రీ స్తంభాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తుమ్మలకు ఆహ్వాన పత్రిక

**ఖమ్మం వైద్య విభాగం,ఏప్రిల్21(ప్రభాతవార్త):** ఖమ్మం జిల్లా కేంద్రంలో



స్వయంభూవై వెలసిన శ్రీ స్తంభాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం(గుట్ట) నందు వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఆహ్వాన పత్రిక అందజేశారు. మంగళవారం స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈ నెల 28 నుండి మే 2 వరకు 5రోజుల పాటు జరుగు శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కోరారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఇందిరమ్మ గృహప్రవేశంలో ఎమ్మెల్యే పాయం**

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**
రాష్ట్రంలో ఇల్లు లేని పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. ముందుగా ఇంటి లబ్ధిదారుల ఆరవ శ్రీలత కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పేర్కొన్నారు. అనంతరం ఇ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కంది తిరుపతిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, స్థానిక సర్పంచ్ వాగబోయిన చందర్రావు, భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, పినపాక సర్పంచ్ అలివేలు, గ్రామపంచాయతీ సర్పంచులు, స్థానిక



ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఏజెన్సీలో ఆదివాసి గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం, ఐటీడీఏ పీవో**

**రాహుల్‌కు ఐఎఫ్‌టీయూ నాయకులు వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**
పినపాక ఏజెన్సీలో గొంతెండుతున్న ఆదివాసి గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలోమంగళవారం మణుగూరులో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు, భద్రాచలం లో ఐటీడీఏ పీవో బి. రాహుల్ ను కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మంగళవారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల పరిధిలో నివసిస్తున్న పలు ఆదివాసి గ్రామాలలో రక్షిత త్రాగునీటి సౌకర్యం లేక చెలమలు, చెరువులు కుంటలలో పరిశుభ్రత లేని నీరు తాగుతున్నారన్నారని అన్నారు. ఆదివాసి గ్రామాల్లో త్రాగునీటి కటకట తో ఇబ్బంది పడుతున్న ఆదివాసి గ్రామాలు మణుగూరు మండలం రామానుజవరం పంచాయతీ పరిధిలోని పెద్దిపల్లి, పగిడేరు సమీపంలో విప్పలగుంపు, ఖమ్మం తోగు సమీపంలోని బుడుగుల కూనవరం పంచాయతీ పరిధిలోని సర్వాయి గుంపు, రేగుల గండి గ్రామం, అశ్వాపురం



మండలం కుమ్మరి గుంపు, మనుబోతుల గూడెం, పినపాక మండలం పరిధిలో పిట్టతోగు, ఇతర ఆదివాసి గ్రామాలలో కూడా శాశ్వత తాగునీటి పథకం అమలు చేయాలని అప్పటివరకు పంచాయతీల ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని కోరారు. మణుగూరు రైల్వే స్టేషన్ నుండి రాయన్నపేట కు రహదారి నిర్మాణానికి ఐటీడీఏ ద్వారా ముప్పై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని, పనులు ప్రారంభం కాలేదు దయచేసి పనులు ప్రారంభం అయ్యేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు, అలాగే ఆదివాసి గ్రామాలకు మౌలిక సదుపాయాలైన విద్యుత్ సౌకర్యం, రహదారి సౌకర్యం, కూడా కల్పించే విధంగా ప్రభుత్వం మరియు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా తగు చర్యలు చేపట్టాలని కోరారు, ప్రత్యేకించి బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ పంచాయతీ పరిధిలో చింత లక్ష్మీ నగర్ గ్రామానికి కూడా తాగునీటి బోరు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు బి జగన్మోహన్ రెడ్డి, కిరణ్ కుమార్, అంగోత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో వేసవి రక్షణ చర్యలు చేపట్టాలి

**- ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై. రా గోపాల్**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**
మణుగూరు ఏరియాలో వేసవి రక్షణ చర్యలు చేపట్టాలని, తీవ్రమైన వేడి, కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా పనివేల ల్లో మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 4:00 వరకు సడలింపు ఇవ్వాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం విపరీతమైన వేసవి ఎండల కారణంగా మణుగూరు ఏరియాలో పని గంటలు సడలింపు ఇవ్వాలని కోరుతూ మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ కు గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెమోరాండం అండీజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా ఈ వేసవికాలంలోఅధిక వేడికి అస్వస్థతకు గురై కార్మికులు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఎండ వేడి అధిక తీవ్రత దాటిన ప్రస్తుత తరుణంలో క్వారీ లోతులో ఈ తీవ్రత మరీ ఎక్కువగా అవుతుందని ఎండ, వేడిమికి తట్టుకోలేక భారీ యంత్రాలపై పనిచేయడం, విధులు నిర్వర్తించడం కష్టతరమవుతుందని అన్నారు. కార్మికులు అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అలాగే కోల్ యార్డ్ ల లో, ఓసీపీ లలో, కేసీహెచ్ పీ ల లో కోల్ డస్ట్ వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వాటర్ స్ప్రే సక్రమంగా చేయించి డస్ట్ నుండి కార్మికులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ ఎంవీ రాంనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్ రావు జాయింటసెక్రెటరీ పుల్లారావు, ఆఫీసుబేరర్స్ గోలి గంగాధర్ రావు, ఆదర్ల సురేందర్, పిట్ సెక్రెటరీలు కుమారస్వామి, సాయిప్రకాష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ కలిసిన యాంపాటి సందీప్ రెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువ నేత యాంపాటి సందీప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఇటీవల జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీకార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ ను కలిసినట్లు ఆయన మంగళవారం తెలిపారు.

# ఈనెల 22,23 తేదీల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 21 :** ఈనెల 22,23 తేదీల్లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మణుగూరు మండలంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. ఈనెల 22న రాత్రి 10 గంటలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్ హౌస్ కు రానున్నారు. ఈనెల 23 ఉదయం 7:50 గంటలకు మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలో మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించనున్న రెడ్డీస్ కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మండలంలోని లంక మల్లారం గ్రామంలో ఉదయం 8:20గంటలకు ప్రభుత్వ గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీ ఆవరణంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించడంతో పాటు కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.




# రైతులు ఫార్మర్ ఐడి నమోదు చేసుకోవాలి

**- ఏవో వెంకటేశ్వర్లు**

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**



మండల పరిధిలోని రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రం లో గల రైతు వేదికలో మంగళవారం మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను పొందాలంటే ఫార్మర్ ఐడి నమోదు అవసరమని తెలిపారు. రైతులు తమ సమీప మీ సేవా కేంద్రాల్లో లేదా స్థానిక ఏఈఓల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకుని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు.

# మణుగూరు మున్సిపాలిటీకి ఫ్రిడ్జ్ వితరణ..

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**



మణుగూరులో వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని మణుగూరు మున్సిపాలిటీ సిబ్బందికి, వర్కర్లకు, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే పట్టణ ప్రజలకు అవసరమయ్యే విధంగా దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రస్ట్ సభ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ సహకారంతో దోసపాటి నాగేశ్వరరావు చేతులమీదుగా మున్సిపాలిటీ కమిషనర్ టి ప్రసాద్ కు ఫ్రిడ్జ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్తి రాము, బండారు నరసింహారావు, శ్యామ్, మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వలస గ్రామంలో జ్వర సర్వే

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:**
మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వలస ఆదివాసి గిరిజన గ్రామమైన పెద్దిపల్లిలో మంగళవారం జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ లో భాగంగా గృహ సందర్శన చేసి జ్వరం సర్వే నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నుండి రక్త పరీక్షలు ఆర్డీటీ నిర్వహించిన ఒకరిని అనుమానుతిని గా భావించి నిర్ధారణ కోసం ల్యాబ్ కు పంపారు. అనంతరం గ్రామం లో క్యాంప్ నిర్వహించి మందులు అందజేసి ఎండలు ఎక్కువగా ఉన్నాయని, మధ్యాహ్నం సమయంలో బయటకు రాకూడదని, ఎవరికైనా వడదెబ్బ లక్షణాలు అనిపిస్తే మీ గ్రామంలో గల ఆశా కార్యకర్తల దగ్గర వోఆర్ ఎస్ ద్రావణాలు ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది రాంప్రసాద్ , కృష్ణ, శైలజ , నందిని, రోజా తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందులో విద్యుత్ పనులపై ఉన్నతాధికారుల పరిశీలన..

**- నాణ్యత, భద్రతపై కఠిన ఆదేశాలు**



ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

విద్యుత్ శాఖ ఉన్నతాధికారి, వరంగల్ సీఎండీ కె. వరుణ్ రెడ్డి, ఐఏఎస్ వర్క్ ఇన్స్పెక్షన్ పనుల పరిశీలనలో భాగంగా మంగళవారం ఇల్లందు మండలంలోని చల్లసముద్రం, ఒడ్డుగూడెం గ్రామాల్లో విద్యుత్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరుగుతున్న విద్యుత్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యుత్ భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తక్కువ వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సీఎండీతో పాటు వరంగల్ టెక్నికల్ విభాగ డిప్యూటీ ఇంజినీర్ అనిల్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ జి. మహేందర్, కొత్తగూడెం డిప్యూటీ ఇంజినీర్ రంగస్వామి, ఎంఆర్టీ డిప్యూటీ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, టిఆర్ఈ అసిస్టెంట్ డిప్యూటీ ఇంజినీర్ రాంబాబు, ఇల్లందు అసిస్టెంట్ డిప్యూటీ ఇంజినీర్ కె. రామారావు, ఇల్లందు రూరల్ అసిస్టెంట్ ఇంజినీర్ హానీష తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దుకై ఐఎఫ్టియు డిమాండ్




ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసే వరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి. రాసుద్దీన్ పిలుపునిచ్చారు. లేబర్ కోడ్ల రద్దు కోసం డిమాండ్స్ డే పాటించాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఇల్లందు యూనియన్ బ్యాంక్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, కార్పొరేట్ మరియు పెట్టుబడిదారీ వర్గాలకు లాభాలు చేకూర్చేందుకు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. లేబర్ కోడ్ల వల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోయి కట్టుబానిసలుగా మారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 8 గంటల పని, రూ.30 వేల కనీస వేతనం, పనిస్థలంలో భద్రత కోసం కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకుడు కొప్పుల శ్రీనివాస్, ఏరియా కమిటీ నాయకుడు మోరె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి నగర్ జీపీ పరిధిలో చలివేంద్రం ఏర్పాటు




ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

ఇల్లందు మండలం విజయలక్ష్మి ్మ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ చందవత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో పాఖల్ మెయిన్ రోడ్‌పై చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ రేణుక, వార్డు సభ్యులు హరిసింగ్, వెంకటేష్, సౌజన్య, చంద్రకళ, అజయ్, గ్రామస్తులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐఎంఎల్ ఆవిర్భావ దినాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలి..

**- ఆవునూరి మధు పిలుపు**



ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

ఏప్రిల్ 22న సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆవిర్భావ దినాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లందులోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మార్క్సిస్టు సిద్ధాంతవేత్త కామ్రేడ్ లెనిన్ జయంతి రోజున, 1969లో రివిజనిస్టుల పార్లమెంటరీ విధానాన్ని వ్యతిరేకిస్తూ భారత విప్లవకారుల నాయకత్వంలో సిపిఐఎంఎల్ పార్టీ ఆవిర్భవించిందని, నేటికి 57 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి పలు విజయాలు సాధించిందని, ఈ క్రమంలో ఎంతో మంది విప్లవకారులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఆకలి సమస్యలు ఉన్నంతకాలం, దున్నేవాడి చేతిలోకి భూమి వచ్చేంతవరకు విప్లవోద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విప్లవకారులపై నిర్బంధ చర్యలు కొనసాగిస్తోందని విమర్శించారు. ఏప్రిల్ 22న పార్టీ ఆవిర్భావ దినాన్ని గ్రామ స్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, డివిజన్ నాయకులు బట్టు ప్రసాద్, బొర్రా వెంకన్న, యనగంటి లాజర్, వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయనీ, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణంలోని శాస్త్రి రోడ్డులో రైస్ మిల్లు యజమాని దివంగత నరిగే (మిల్లు) కృష్ణ, సరోజినీ దేవి, సోని భవాని ల జ్ఞాపకార్థం, వారి కుమారులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ప్రతి డివిజన్ ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేసే అవసరం ఏంతైనా ఉందన్నారు. చలివేంద్రాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు యజమాని నరిగే శ్రీనివాసరావు, నరిగే రమేష్, నరిగే రవీందర్, నరిగే సుజాత, లింగా రమేష్, వెంకటేశ్వర్లు, చీకటి బాబు, కొప్పరపు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పొంగులేటి పర్యటనను విజయవంతం చేద్దాం..

**- కాంగ్రెస్ నేతల ఘన పిలుపు**

ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:



నేడు ఇల్లందులో పర్యటించనున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ లు కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు ఇల్లందు మున్సిపల్ పరిధి పదో వార్డులో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. అనంతరం ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ నూతన ఛాంబర్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఇల్లందు మండలంలోని మర్రిగూడెం గ్రామపంచాయతీలో రామకృష్ణాపురం గ్రామంలో రూ. 3.30 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్డు పనులను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య లు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, వార్డు కౌన్సిలర్లు చిల్లా విజయ భారతి, మహమ్మద్ జాఫర్, గోపగాని రాజు, అజ్మీరా వంశీ, షేక్ సైదామియా, కో ఆప్షన్ సభ్యులు మదుగు సాంబమూర్తి, హసీనా, నాయకులు బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, సుదర్శన్ కోరి, రవిశంకర్, ఉల్లింగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లేబరు కోడులకు వ్యతిరేకంగా లేబర్ బ్లాక్ డే

టేకులపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడు లకు వ్యతిరేకంగా ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ లేబర్ బ్లాక్ డే గా నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి లో నల్లజెండాలతో ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో లేబర్ బ్లాక్ డేను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ.ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడాలని అన్నారు లేబరు కోడులను విరమించుకునే వరకు కార్మిక వర్గం పోరాడుతూ ఉండాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడులను వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేయాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడ మంచా, మేకల వినోద్, గుగులోత్ రామారావు, దేగటి క్రాంతి కుమార్, కానుగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేదు

### కరోనా సమయంలో కూడా కేసీఆర్ ధాన్యం కొనుగోలు చేయించారు

**మాజీ ఎమ్మెల్యే సండ్ర**

*తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, అసలు ప్రభుత్వానికి ముందు చూపు లేదని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు. తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో మంగళవారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా



రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఆర్భాటంగా రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రదాలు ప్రారంభించారు తప్పా ఒక బస్తా కూడా నేటికీ కొనుగోలు చేయలేదని రైతులంటే ప్రభుత్వానికి ఏ మాత్రం అభిమానం లేదని ఆరోపించారు. సివిల్ సప్లై మంత్రి చెప్పేదొకటి, ఆచరించేది మరొకటని వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాకు చెందిన తుమ్మలే ఉన్న రైతులకొరిగిదేమి లేదని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టుకు తుమ్మల మంత్రిగా ఉన్నప్పుడే శంకుస్థాపన చేయించి నేడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న తుమ్మల కేసీఆర్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ధాన్యం కొనుగోలుతోపాటు మొక్కజొన్న రైతుల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఈ నెల 24న రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, దొడ్డా శ్రీను, డి. వెంకట లాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, షేక్ ఈసుబ్, తూము శ్రీనివాసరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, కోడూరి వీరకృష్ణ, కేతినేని చలపతిరావు, పద్దం కోటిరెడ్డి, వనిగండ్ల అశోక్, ఆర్య పాల్గొన్నారు.

## విజయభానును సన్మానించిన సండ్ర

*తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా చరిత్రలో సిబిఎస్ఈ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంక్ సాధించిన రెడ్డెం విజయభానును మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సన్మానించారు. మంగళవారం నారాయణరెడ్డి ఇంటికి వెళ్ళి విజయభానును సన్మానించి, సత్కరించారు. గ్రామీణ ప్రాంతంలో జన్మించిన విజయభాను తల్లిదండ్రుల సహకారంతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితం సాధించడం పట్ల సండ్రతో పాటు పలువురు అభినందించారు. ఈ కారక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, డి. వెంకటాలాల్, కర్నాటి లక్ష్మారెడ్డి, తూము శ్రీనివాసరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, గుండ్ల నాగయ్యలు సండ్ర వెంట పాల్గొన్నారు.

రామిరెడ్డిను పరామర్శించిన సండ్ర....

ఇటీవల వైద్య పరీక్షల అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పినపాక మాజీ సర్పంచ్ వజ్రాల రామిరెడ్డిను మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శించారు. వేసవిలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



## మెరుగైన సేవల కొరకే ఉచిత స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ

**!! ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

*అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

మెరుగైన సేవల కొరకే ఉచిత స్మార్ట్‌ఫోన్‌లను ప్రభుత్వం అంగన్‌వాడీలకు పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



పేర్కొన్నారు. నియోజ కవర్గ కేంద్రమైన అశ్వారావుపేట రైతు వేదికలో అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం అందించిన స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సేవల ద్వారా అందుతున్న పోషకాహారం ప్రయోజనాలను తెలియజేసే వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే జారె ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడి పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు ప్రభుత్వం అందించిన దుస్తులు, పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, కాంగ్రెస్ నాయకులు తుమ్మా రాంబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకుల నిరసన

*తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

తక్షణమే ధాన్యంతో పాటు మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. గత పది రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం



రాశులు ఆరబోసి ఉండగా ప్రభుత్వం నేటి వరకు ఖాళీ సంచులు పంపకపోగా, పంపిన కేంద్రాల్లో కూడా ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా రైతులకు మాజీ ఎమ్మెల్యే సండ్ర సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎండిన వరి కంకులు కూడా తహశీల్దార్‌కు చూపించి నిరసన తెలిపారు.

## మల్లవరం పాఠశాలకు కలెక్టర్ నుండి అవార్డు

*తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలోని మల్లవరం పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా విద్యాశాఖాధికారి చైతన్యతో కలిసి ప్రధానోపాధ్యాయుడు హరిబాబుక, తోటి ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వరరెడ్డి, పి. అనిల్‌కుమార్‌లు అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జిల్లా స్థాయిలోనే అవార్డుకు ఎంపికైంది.




## ఎసఐ యయాతి రాజుకి ఉత్తమ ప్రతిభ పురస్కారం

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

ఎసఐ యయాతి రాజుకి ఉత్తమ ప్రతిభ పురస్కారం దక్కింది. నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా ఎక్కులు కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పెట్టిన కేసులు పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చేతుల మీదుగా మంగళవారం ఎసఐ యయాతి రాజు ప్రశంశాపత్రం అందుకున్నారు.




## సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం

*దమ్మపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

కార్మిక ఉద్యోగ వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలే శరణ్యమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం సిఐటియు మండల కమిటీ సమావేశం సత్యవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ తమకు



ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని నిన్న విద్యుత్ కార్మికులు సమ్మె నిర్వహిస్తే రేపు ఆర్టీసీ కార్మికుల కూడా సమ్మెబాట పట్టుకున్నారని అన్నారు. ఇప్పటికే నెల నెల వేతనాలు అంద లేదని స్కీమ్ వర్కర్లు, మున్సిపల్ కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, తమ సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమని ఒక్కొక్క రంగం సమ్మె బాట పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం లాగానే ఉద్యోగ కార్మికులు సమస్యల పట్ల పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తే కార్మిక ఉద్యోగ వర్గాలు తగిన సమయంలో రేవంత్ సర్కారుకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ రఘు, రామకృష్ణ, ఈశ్వరమ్మ, యశోద, రాములమ్మ, విజయలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐయుకెఎస్ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

మే 11, 12, 13 తేదీలలో ఇల్లందులో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఎఐయుఎఎస్ ) ప్రథమ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి



గోకినపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కావడిగుండ్ల గ్రామంలో కంగాల కల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజులు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలను పాలకవర్గాలు వంచిస్తున్నాయని వారు మండిపడ్డారు. ఎన్నికల సమయంలో రైతులకు అనేక వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. మండలంలోని అధిక సంఖ్యలో ఈ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గొంది లక్ష ్మణరావు, కంగాల భూలక్ష్మి ్మ, కంగాల వంశీ కుమార్, కంగాల కన్నయ్య, పాండురాజు తదితరులు పాల్గొన్నారు.



## JEE MAINS ఫలితాలలో న్యూ ఇరా వారి న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రభంజనం

*వైరా, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:*

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (విగితి) వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన రినిని లీతి।విళీ 2026 వ సంవత్సరానికి గాను, ఏప్రిల్ 20 తేదీన ప్రకటించిన ఫలితాలలో న్యూ లిటిల్ ఫ్లవర్ ఫౌండేషన్ పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత మా విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను కనబర్చి విజయ దుందుభి మోగించారు. 2026 వ సంవత్సరానికి గాను రినిని లీతి।విళీ నిశ్రీతిలీ నందు మా విద్యార్థులు 20 మంది క్వాలిఫై అయి రినిని తిదీజుతివిదిని రాయటానికి అర్హత సాధించారు. ఇందుకు కళాశాల కరస్పాండెంట్ డా.పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ పూర్వ మరియు ప్రస్తుత విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. అత్యున్నత ర్యాంక్ సాధించిన మా



విద్యార్థులు : బి. ఠాగూర్ (రినిని Mains ర్యాంక్ 2235), పి. తేజ్ చరణ్ (ర్యాంక్ 3331), కే. ఈశ్వర్ (ర్యాంక్ 3694), టి. గణేష్ సాయి (ర్యాంక్ 4600), మరియు రినిని తిదీజుతివిదిని పరీక్షలకు అర్హత సాధించిన విద్యార్థులు జి. స్వేచ్ఛ, సి.హెచ్ సాయి కృష్ణ, నాగినేని గోపిక అక్షయ, పాలకుర్తి అభినయ్, రేచర్ల యశస్విని, వల్లభి సాయి సురేందర్, హరిచరణ్, బి. మైత్రి, ఆర్. రోహిత, కీర్తన, విశాల్, ఇందుమతి, అభినాష్, రామ్ చరణ్, నరేందర్ సింగ్ మరియు తంబళ్ళ చరణ్, మొదలయిన వారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డా.పి. భూమేష్ రావు, డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ వైరా డివిజన్ లోనే గాకుండా యావత్తు ఖమ్మం జిల్లా స్థాయిలోనే గొప్ప ఫలితాలు సాధించినందుకు గ్నర్వగా ఉందని మాట్లాడుతూ పైన తెలిపినటువంటి విద్యార్థులు మాపాఠశాలనందు 6 వ తరగతి నుండి పదవ తరగతి వరకు Maths, Physics, Chemistry subjects లలో మేము ఇచ్చినటువంటి ।।గి, Foundation ను అందుకొని ఈ రోజున ప్రకటించిన రినిని Mains ఫలితాలలో పూర్వ మరియు ప్రస్తుత మా విద్యార్డులు అద్భుత ప్రతిభ కనబర్చినందుకు మా విద్యాసంస్థలకు ఎంతో గర్వకారణం అన్నారు. న్యూ ఎరా వారి న్యూ లిటిల్ ఫ్లవర్ మొదటి నుండి కూడా జాతీయ స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో నిర్వహించేటటువంటి రినిని Mains, Advance, వినినిగి, నితిశిదినిగి లాంటి పోటీ పరీక్షలలో మా విద్యార్థులకు తర్ఫీదు ను ఇవ్వడమే మా కర్తవ్యం అని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డా.పి. భూమేష్ రావు, డైరెక్టర్ సుమన్ గార్లు మరియు కళాశాల ప్రిన్సిపాల్ యమ్. భువన ప్రసాద్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో పైప్ లైన్ కు మరమ్మతులు

*కామేపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ



ఆధ్వర్యం లో మంచినీటి పైప్ లైన్ కు మంగళవారం మరమ్మతులు నిర్వహించారు. పాత వాటర్ ట్యాంక్ వద్ద గేటు వాలు పనుల ను పరిశీలించారు. రోడ్డు పనులు కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యుని సేవలు అభినందనీయం..

**వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.**

*ఏన్కూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :*

గ్రామీణ వైద్యుని కొలిశెట్టి నరేష్ సేవలు అభినందనీయమని వైరా నియోజక వర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్..గాయత్రి హాస్పటల్ గ్రామీణ వైద్యులు కొలిశెట్టి నరేష్ జన్మ దినం సందర్భంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు



మాలోతు రాందాస్ నాయ క్..గార్లఒడ్డు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు లు కేక్ కట్ చేసి నరేష్ కు శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మా ట్లాడుతూ..గ్రామీణ వైద్యులు కొలిశెట్టి నరేష్ చేస్తున్న సేవలు..ఎంతో మంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ..ఏన్కూరు మండల పరిధిలో కొత్త మేడిపల్లిలో నివాసం ఉంటున్న నిరుపేద గిరిజనులకు వైద్య సేవలు అందిం చడం..నిరుపేద విద్యార్థులకు కావాల్సిన వసతులు కల్పించడం..నిరుపేద వి ద్యార్థులకు పైచదువుల కోసం ఆర్థిక సహాయం చేయడం..నిరుపేద కుటుం బాలకు నిత్యవసర సరుకులు అందించడం అభినందనీయమని ఆయన అ న్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి డిమాండ్ రైతులు ధర్నా

*వైరా, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:*

వైరా మార్కెట్‌లో గత 15 రోజులుగా వరి ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులు కొనుగోలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహించిన రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో వందలాదిగా వైరా మార్కెట్ ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు సీపీఎం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. వైరా మార్కెట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి కొంగర సుధాకర్ డిమాండ్ చేశారు. రోడ్డుపై రైతుల బైఠాయింపు కారణంగా రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై రామారావు సంఘటన స్థలానికి చేరుకుని రైతులను సమాధానపరిచే ప్రయత్నం చేసినప్పటికీ, రైతులు ఆందోళన విరమించకుండా అధికారులు రావాలని పట్టుబట్టారు. తరువాత స్థానిక తహసీల్దార్ సురేష్ ఆందోళన స్థలానికి చేరుకుని రెండు రోజుల్లోనే వైరా మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా సీపీఎం, రైతు సంఘం, బి ఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, రెండు రోజుల్లో కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోతే వేలాది మంది రైతులతో వైరా రింగ్ రోడ్డుపై మహా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వైరా పట్టణ కన్వీనర్ సుంకర సుధాకర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, బాణాల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయ కులు మల్లెంపాటి రామారావు, హరి వెంకటయ్య, కామినేని రవి, గొల్లపూడి ప్రకాష్ రావు, బెజవాడ వీరభద్రరావు, యనమద్ది రామకృష్ణ, మాదినేని ప్రసాద్, 11వ వార్డు కౌన్సిలర్ దొంతబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## కెప్టెన్ బంజర అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

**ప్రీ స్కూల్ సామాగ్రి ప్రదర్శన**

**పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి**

**సర్పంచ్ అరెం అచ్చమ్మ**

**కామేపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** కామేపల్లి మండలం కెప్టెన్ బంజర అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం లో భాగంగా మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రీస్కూల్ సామాగ్రిని ప్రదర్శించారు. తక్కువ ఖర్చు తో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను కూడా ప్రదర్శించారు. ప్రీ స్కూల్ పిల్లల చేత అంగనవాడి సెంటర్ లో నిర్వహించే కార్యక్రమాలు చేయించి తల్లిదండ్రులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరెం అచ్చమ్మ, ఉపాధ్యాయులు జక్కంపూడి కృష్ణయ్య, మాలోత్ రామారావు, నాగు, పిల్లల తల్లిదండ్రులు, ఎమఅంగన్వాడీ టీచర్లు మీరంభి, సూరమ్మ, పాపారాణి పాల్గొన్నారు.







## కోట గోపయ్య మృతదేహానికి నివాళులర్పించిన మద్దులపల్లి సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్**

*కామేపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో మృతి చెందిన కోట గోపయ్య మృత దేహానికి సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం



వెంకటేశ్వర్లు మంగళవారం నివాళులర్పించారు. గోపయ్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ నాగమణి రూ.5000 ఆర్థిక సాయం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాం బాబు, మండల ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, వార్డు మెంబర్ జానపతీ వీరన్న, కర్లపాటి రాజు, మొర్రి మేకల నాగ్య, కడారి సైదులు, కనగంటి గోపి, బండ్ల పెద్ద వెంకన్న, బత్తిని ప్రసాద్, కోట రాంబాబు, చిప్పలపల్లి సత్యం తదితరులు పాల్గొని గోపయ్య కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

## ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం భాగ్యనగర్ తండా సర్పంచ్

*కారేపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా పంచాయితీ లో ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టినమనిభాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు, . ఇటీవల 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంచినీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించామని దానికి



అనుగుణంగా భాగ్యనగర్ తండా 5 వార్డ్ లో వేసిన మంచినీటి బోర్ కు మంగళవారం మోటార్ బిగించి ప్రజలకు మంచినీటి సరఫరా ను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిజాయితీలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, పక్షుల, ఇతర జీవలా కొరకు మంచినీటి పాత్రలు ఏర్పాట్లు చేయాలనీ ప్రజల కు సూచించారు, నీటి సమస్య అధికమైతే పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యురాలు జర్పులా సంధ్య, పార్టీ జిల్లా నాయకులు భీముడు నాయక్, సందీప్, సోమ్లా, గిరిప్రసాద్, ఝూంకిలాల్, పంచాయతీ సిబ్బంది హేంచంద్, రాందాస్ రమేష్, రాధా, చరణ్ మిషన్ భగీరథఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ చేసిన డిడబ్ల్యూఓ...

**- సూపర్వైజర్లు, టీచర్లు, పద్ధతులు మార్చుకోకపోతే చర్యలు**

**- వార్తకు స్పందన....**

సత్తుపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త :







సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గంగారం సెక్టార్ లోని అంగన్వాడి కేంద్రా లను ఖమ్మం జిల్లా మహిళా అభివృద్ధి అధికారిని (డిడబ్ల్యు ఓ) వేల్పుల విజేత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్త దినపత్రికలో గత రెండు రోజుల నుంచి సెక్టార్ పరిధి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల తీరుపై కథనాలు ప్రచురించడంతో స్పందించిన జిల్లా మహిళా అభివృద్ధి అధికారిని విజేత గంగారం సెక్టార్ లోని సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంగారం వడ్డెర బజార్ లోని జలగం నగర్ రెండు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేయగా అక్కడ పిల్లల సంఖ్య లేకపోవడం, రోజువారీ ఇచ్చే గుడ్డు ఇవ్వకపోవడం, మంగళవారం పెట్టాల్సిన మెనూ కూడాపెట్టకపోవటాన్ని డిడబ్ల్యూ ఓ పరిశీలించి టీచర్ బత్తులసీతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు పిల్లలు ఎత్తు చూసే మిషన్ సెట్ చేయడంలో కూడా తడబడటంతో పాటు అడిగిన వాటికి సమాధానాలు సక్రమంగా రాకపోయేటప్పటికి జిల్లా అధికారిని టీచర్ పై అసహనం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆయా ఖాదర్ బి కూడా అనుమతులు లేకుండా గత కొంతకాలం నుంచి గైర్హాజరావడంతో టీచర్ నీ మందలిచ్చారు. ఆయా స్థానంలో మరో మహిళ తో వంట చేయిపించటంతో ఈమెకు ఎవరు అనుమతిచ్చారు అని టీచర్ని మందలించారు. స్టాక్ రిజిస్టర్ కు, సెంటర్లో ఉన్న స్టాక్ ను పరిశీలించి రెండింటి మధ్య వ్యత్యాసం ఉండటంతో టీచర్ పై అసహనం వ్యక్తం చేశారు. అలాగే ప్రకాష్ నగర్ పాఠశాల ఆవరణలో ఉన్న గంగారం త్రీ కేంద్రాన్నిడిడబ్ల్యూ ఓ తనిఖీ చేశారు. ఇక్కడ కొద్దిసేపు పిల్లలతో ముచ్చటించి వారి బరువులు, పిల్లల ఎత్తు విషయం గురించి టీచర్ షాకినా బేగం ను అడిగి తెలుసుకున్నారు. శ్యామ్ మామ్ పిల్లల వివరాలు గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల విషయంలో అదనంగా ఆహారం అందించాలని ప్రతి రోజు పిల్లలకు ఆటపాటలు నేర్పించాలని జిల్లా అధికారిని విజేత టీచర్కు సూచించారు.

**- ప్రాజెక్టుని ప్రక్షాళన చేస్తా డి డబ్ల్యుఓ...**

గంగారం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా మహిళా అభివృద్ధి అధికారిని(బి డబ్ల్యు ఓ) వేల్పుల విజేత ను ప్రభాతవార్త కలవగా సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు మొత్తాన్ని ప్రక్షాళన చేయాల్సిన సమయం ఏర్పడిందని అన్ని కేంద్రాలు సక్రమంగా నడిచే విధంగాప్రక్షాళనచేయనున్నట్లు ఆమె అన్నారు. తన దృష్టికి కూడా కొన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్నసూపర్వైజర్లు, పద్ధతులు మార్చుకోకపోతే శాఖ పరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని విజేత హెచ్చరించారు. అలాగే టీచర్లు కూడా బాధ్యతాయుతంగా కేంద్రాలు నిర్వహించాలని ఆమె సూచించారు.




## ఇద్దరూ ఏఎస్ఐలకి ప్రభుత్వ సేవ పథకాలు..

**- పథకాలు అందించిన ఎస్పీ రోహిత్ రాజు...**

సత్తుపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త:





సత్తుపల్లి పోలీసు స్టేషన్ లో పని చేయుచున్న ఇద్దరూ ఏ ఎస్ ఐ లకు విధి నిర్వహణలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించినందుకు గుర్తించి వారికి ప్రభుత్వం సేవా పథకాలు మంజూరు చేసింది. జి.ప్రతాప్ రెడ్డి ఏఎస్ఐ, టి.ప్రసాదరావు ఏఎస్ఐలకు, గతం లో వీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పని చేసిన కాలంలో వారు చేసిన సేవలకు గాను, వారి సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం వారికి సేవపథకంమంజూరుచేసినందున మంగళవారం జిల్లా కేంద్రమైన భద్రాద్రి కొత్తగూడెం లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ఉత్తమ సేవ పథకములు ఇరువురు ఏఎస్ఐలకు అందచేసినారు. అట్టి సేవ పథకం అందుకున్న ఏ ఎస్ ఐ లు ప్రతాపరెడ్డి, ప్రసాద్ రావు, లను సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, సత్తుపల్లి ఎస్సై లు ఎస్.వీరప్రసాద్,, పి.ప్రదీప్, జి అశోక్ కుమార్, ఎస్.నాగరాజు ఏఎస్ఐ, ఎన్ శ్రీనివాసరావు హెడ్ కానిస్టేబుల్ లు సిబ్బంది అభినందించినారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు**

**గాయం తిరుపతిరావు**

పెనుబల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు అన్నారు. మంగళవారం పెనుబల్లి మండలంలోని పార్థసారధిపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను ఆయన కలిసి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కూలీలు వేతనాలు రావడం లేదని, సరైన కూలీ గిట్టుబాటు కావడం లేదని అన్నారు. గతంలో లాగా ఈ పని లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ సమస్యలను విన్నవించుకున్నారు. అనంతరం గాయం తిరుపతిరావు మాట్లాడుతూ అనుసరిస్తున్న విధానాల వల్ల ఉపాధి హామీ చట్టం రోజురోజుకు బలహీనపడుతూ రాబోయే రోజుల్లో ఉపాధి హామీని పూర్తిగా ఎత్తివేయడం కోసం మోడీ ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలు చేయడంలో భాగంగానే బీపీజీ రాంజీ పథకాన్ని తీసుకురావడం ఆ కుట్రలో భాగమేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, చెమట విశ్వనాథం మోడీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఎన్నో సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న పనైనా చూపండి తిండి అయినా పెట్టండి అనే నినాదంతో వ్యవసాయ కార్మిక సంఘం ఇతర వామపక్ష సంఘాలు పోరాటాలు జరిపిన ఫలితంగా 2005లో వామపక్షా మద్దతుతో ఉపాధి హామీ చట్టాన్ని సాధిస్తే 2014 నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీకి రోజురోజు బడ్జెట్లో కోతలు విధిస్తూ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేటటువంటి చర్యలకు పూనుకుందని, ఈ దేశంలోని కోట్లాదిమంది ఉపాధి కార్మికుల బ్రతుకులను అపహాస్యం చేసేటటువంటి చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకున్నదని ఉపాధి హామీ పనిచేస్తే అనేక రకాలైన ఆంక్షలు కూలీలపై పెడుతూ పొద్దస్తమానం పనిచేస్తే 100 నుండి 150 రూపాయలకు కూడా కూలి గిట్టుబాటు కావడం లేదని ఇలాగైతే కుటుంబాల్లోనే తమ పిల్లలకు చదువులు వైద్యం ఇతర అనేక సౌకర్యాలకు చాలీచాలని వేతనాలు సరిపోతాయా అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ కోట్లాదిమంది ప్రజలకు పని కల్పించే చట్టాలను తుంగలో తొక్కి భూమిలేని పేదలు జీవించాలంటే రోజురోజు దినదిన గండంగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో యాంత్రికరణ వచ్చిన తర్వాత వ్యవసాయ కార్మికులకు పనులు పూర్తిగా తగ్గిపోయాయని వారన్నారు. వెంటనే విపిజి రాంజీ బిల్లును వెనక్కి తీసుకొని, ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని చట్టాన్ని అమలు చేసినటువంటి బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని రాష్ట్రాల పైకి నెట్టి తాను తప్పించుకోవాలనే ఒక కుటిలనీతిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రదర్శిస్తుందని దాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు కుంజా ఈద బాబు, సున్నం శివ పోతమ్మ, ముత్తమ్మ, రాజమ్మ, పోతురాజు కుంజదాసు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు లో జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

కల్లూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళవారం కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిరాజుద్దీన్, కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు ఇజ్జ గాని శ్రీలత, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, కిసాన్ఉపాధ్యక్షులు యలమరెడ్డి వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా బాటసారులకి మజ్జిగ ప్యాకెట్లు, కల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకి ఫ్రూట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్క కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ సమీక్షా సమావేశం

కల్లూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:



సబ్ కలెక్టర్ మంగళవారం అటవీ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, కొనసాగుతున్న అటవీ –రెవెన్యూ భూవివాదాలు, సరిహద్దుల నిర్ధారణ (బౌండరీ ఫిక్సేషన్), భూ రికార్డుల సమన్వయం, ఆక్రమణల నివారణ, సంబంధిత పరిపాలనా సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించుటకు, భూసరిహద్దుల స్పష్టమైన గుర్తింపు చేపట్టుటకు, మరియు శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయుటకు అవసరమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.

## చిన్నకొరుకొండి గ్రామంలో డ్రైనేజీలకు మోక్షం

కల్లూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిన్న కోరుకొండి గ్రామంలో గ్రామ మహిళా సర్పంచ్ భూదాటి గీతా నారపరెడ్డి విశ్రాంతి ఉద్యోగి ప్రముఖులు సి ఈ గుజ్జు చిన్న పుల్లాదాస్, వైస్ సర్పంచ్ రెడ్డి సుబ్బారావు, గ్రామస్తుల చొరవతో గ్రామంలో ఆర్ అండ్ బి నాన్ ప్లాన్ నిధులతో సుమారుగా కోటి రూపాయల తో 400 మీటర్లు ఆర్లపాడు బి టీ రోడ్డు నుండి మధిర వెళ్ళే రోడ్డు వరకు ఈ పనులను ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ భూదాటి గీతా నారపరెడ్డి తెలిపారు. అందులో భాగంగా మంగళవారం జే సి బీ సహాయంతో కాంక్రీట్ వేయుటకు సైడ్ డ్రైనేజీల కొరకు పునాదులు తీపిస్తున్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే మా ముఖ్య ఉద్దేశ్యం అని సర్పంచ్ భూదాటి గీతా నారపరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూదాటి గీతా నారపరెడ్డి, విశ్రాంతి ఉద్యోగి, ప్రముఖులు సి ఈ గుజ్జు చిన్న, పుల్లాదాస్, విశ్రాంతి ఉద్యోగి కుమ్మరి రామారావు, వైస్ ప్రెసిడెంట్, రెడ్డి సుబ్బారావు, ఆర్ అండ్ బి అధికారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యమదూతలుగా గ్రానైట్ లారీలు..!!

**ఇష్టారాజ్యంగా రాళ్ల తరలింపు.**

**.అధికారుల అలసత్వం..**

**వాహనదారులకు శాపంపట్టించుకోని రవాణా శాఖ సిబ్బంది..**

**మామూళ్ల మత్తులో మైనింగ్..**

**వత్తాసు పలుకుతున్న పోలీసులు..?**

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం**

**ప్రాణాలు పోతేకాని పట్టించుకుంటారా..?**

**అధికారుల తీరుపై పెదవివిరుస్తున్న మండలప్రజలు**

*కూసుమంచి, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంనుంచి గ్రానైట్ రాళ్లను తరలించే లారీలు ప్రయాణికుల పాలిట యమపాశాలుగా మారనున్నాయా...? అంటే నిజమేననే సంకేతాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. మండలంలోని పోచారం, సూర్యాపేట జిల్లా నేరెడవాయి తదితర గ్రానైట్ క్వారీలనుంచి వెలికి తీసిన బండరాళ్లను తరలించే లారీలు మండలప్రజలను, ప్రధానరహదారివెంట ప్రయాణీకులకు ప్రాణ సంకటంగా మారాయి. బండరాళ్లను తరలించే క్రమంలో పరిమితికి మించి ఎక్కువ బరువు లారీలపై తరలిస్తున్నా కనీసం సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై మండల ప్రజలు, రహదారిపై ప్రయాణించే ప్రయాణీకులు పెదవి విరుస్తున్నారు.

**గ్రామాలలో రహదారులు ధ్వంసం.**

.సుమారు 20నుంచి 25 కిలోమీటర్ల దూరంనుంచి రాళ్లను అధికలోడుతో తరలించాల్సి వస్తుండడంతో ఆయా గ్రామాలలో బీటీ రహదారులు, సీసీ రోడ్లు ధ్వంసం అవుతున్నా కనీసం అధికారులు పట్టించుకోవట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి రహదారులు నిర్మిస్తే గ్రానైట్ లారీల వల్ల గుల్లఅవుతుంటే అధికారులు ఎందుకు పరిమితులు విధించడంలేదని ప్రశ్నిస్తున్నారు. అదే రహదారులవెంట ఉన్న గ్రామాలలో మంచినీటి పైపులైన్ పైపులు సైతం పగిలిన సందర్భాలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీస్, రవాణాశాఖ అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం..**

అధికలోడుతో లారీలు వెళుతుంటే వాటి వెనక వెళుతున్న వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పరిమితికి మించి లోడు వేయడం, కనీస జాగ్రత్తలు తీసుకోకుండా రాళ్లు తరలిస్తుంటే అవి ఎక్కడ జారి పడతాయోనని భయాందోళన నడుమ ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. లారీ బాడీకి సరిపోను వేయాల్సిన లోడు..సుమారు అరమీటరు కుడిపక్క, ఎడమపక్క అరమీటరు బయటకు వచ్చేలా రాళ్లు వేసుకుని తరలించడం అధికారుల అలసత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. అధికారులు తనిఖీలు చేస్తే, లారీలలో తరలించే రాళ్లు నిబంధనల ప్రకారం తరలించేందుకు అవకాశం ఉంది. కానీ మామూలుగా వదిలేస్తున్నారంటే దాని వెనుక ఆంతర్యం అర్థమవుతుంది.

**తక్షణమే చర్యలు తీసుకోవాలి..**

ఇష్టారాజ్యంగా బండరాళ్లను తరలిస్తున్న లారీల యజమానులపై సంబంధిత పోలీస్, మైనింగ్, రవాణాశాఖ అధికారులు విరివిగా తనిఖీలు నిర్వహించి భారీ జరిమానాలు విధిస్తేనే ఇంకొకసారి అధిక లోడువేసుకుని, ఇష్టారాజ్యంగా రాళ్లను తరలించే అవకాశం ఉండదని మండలప్రజలు కోరుతున్నారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అవగాహన సమావేశాలు పెట్టే సంబంధిత అధికారులకు ఇది రహదారి భద్రత విషయం కాదా..? అని ప్రశ్నిస్తున్నారు...



# బచ్చోడు బడిలో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో నాసిరం పనులు...

**నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్.**

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 21(ప్రభాత వార్త)*

ప్రభుత్వ బడుల అభివృద్దే లక్ష ్యంగా తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో మహిళా సంఘాలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలుగా ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతలను కమిటీలకు అప్పగించింది. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలు లేదా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులే స్వయంగా పర్యవేక్షి ంచి, పాఠశాల అభివృద్ధి పనులు జరిపించాలి. అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లకు అప్పగించకూడదనే నిబంధనలు ఉన్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, పనులలో నాణ్యత ఉండాలని, మహిళా శక్తిని ప్రోత్సహించాలని కాంట్రాక్టర్ల ప్రమేయాన్ని తగ్గించారు. కానీ తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో అందుకు భిన్నంగా జరిగింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహకారంతో పాఠశాల అభివృద్ధి పనులను ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్ కు అప్పగించారు. ఇదే అదునుగా భావించిన సదరు కాంట్రాక్టర్ నామమాత్రపు, నాసిరకం పనులు చేసి చేతులు దులుపుకున్నారు. పాఠశాలలోని చిన్న చిన్న అభివృద్ధి, మరమ్మతుల కోసం రూ. 8లక్షల 90వేలు నిధులు మంజూరు కాగా, పాఠశాలలోని అభివృద్ధి, మరమ్మతుల పనులు పూర్త చేశానంటూ ఇప్పటికే సుమారు రూ.5 లక్షల 50 వేలు డ్రా చేసినట్టు పాఠశాల సిబ్బంది తెలుపుతున్నారు. రూ. 8లక్షల 90వేలతో పనులు చేసి సంవత్సరం కూడా గడవకముందే పాఠశాల భవనాలపై పోసిన ఫ్లోరింగ్ పనులు పెచ్చులతో నెర్రెలు బారుతున్నాయి. ఇదిలా ఉంటే ఆ కాంట్రాక్టుర్ చేసిన పాఠశాలలోని అభివృద్ధి కొరకు ఖర్చు చేసింది చాలా తక్కువ మొత్తమేనని పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. త్రాగునీటి సంపు నిర్మాణం వేసిన టైల్స్ కూడా అప్పుడే ఉండిపోవడంతో పనిలోని నాణ్యత లేదని స్పష్టంగా అర్థమోతుంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, మరమ్మతుల పనులు పూర్తి చేసి చేతులు దులుపుకొని లక్షలకు లక్షలు బిల్లులు కాజేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిధులను దుర్వినియోగం చేసిన పాఠశాల సిబ్బందిపై, కాంట్రాక్టర్ పై చర్యలకు ఆదేశించాలని ప్రజలు కోరుకుంటున్నారు.!!!!!!!!! పరిశీలించి విచారణ చేస్తాం : ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్. !!!!!!!పాఠశాల అభివృద్ధి, మరమ్మతుల కోసం నిధులు దుర్వినియోగం చేస్తూ, నాసిరకం పనులు చేశారనే ఆరోపణలపై మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో ఎస్.కె సిలార్ సాహెబ్ ను వివరణ కోరగా, వారు స్పందిస్తూ.. పాఠశాలను సందర్శించి పూర్తిస్థాయిలో పరిశీలించి విచారణ చేపిస్తామన్నారు. ప్రచారణ చేసిన నివేదికను సంబంధిత పై అధికారులకు అందిస్తామని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత పరిణామాలు పాటించకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్ యామినికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం !..

*తిరుమలాయపాలెం ఏప్రిల్ 21 (ప్రభాత వార్త)..*

ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాలేజీ టాపర్ గా నిలిచిన విద్యార్థిని గోకినపల్లి యామిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సన్మానించారు. ఇటీవల జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఆమెకు ఈ అవకాశం దక్కింది. అదనపు కలెక్టర్ కూడా సన్మాన కార్యక్రమం పాల్గొని యామిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. పట్టుదల, క్రమశిక్షణ, కఠిన శ్రమతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు. యామిని నీ ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ , ఉపేంద్ర , చైతన్య, యామిని తల్లిదండ్రులు బీబయ్య స్వాతి తదితరులు పాల్గొన్నారు.






# వ్య.కా.సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల నిరసన ధర్నా, ఆందోళ

*నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు మంగళవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన ధర్నా, ఆందోళన నిర్వహించారుతొలుత స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుండి వారు ప్లేకార్డులు చేతబట్టి నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించారు. ఆ తర్వాత మండల ప్రజా




పరిషత్ కార్యాలయం ముందు వారు నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో యం.యర్రయ్యకు వారు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుల సహకారంతో నాటి యూపీఏ హయాంలో వ్యవసాయ కార్మికుల వలసలను నివారించాలని తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు.!! కూలీల బతుకులకు భద్రత కల్పించిన ఉపాధి హామీ పథకాన్ని విబిజి రాంజీ పథకంగా మార్పు చేసి పని ప్రదేశంలో అనేక షరతులు విధించి చివరకు పథకాన్ని తొలగించేందుకు ప్రయత్నస్తోందని ఆయన విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కూలీలకు సకాలంలో బిల్లులు అందక, సరిపడా పని దినాలను కల్పించకపోవడంతో పనులు లేక కూలీలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో కూలీలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ నూతనంగా తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలన ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిఐటియు సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ పగిడికత్తుల నాగేశ్వరరావు, పెద్దిరాజు, డేగల హరి ప్రసాద్, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, డేగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అదిశంకరాచార్యుల జయంతి వేడుకలు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

అదిశంకరాచార్యులు జయంతి వేడుకలు మంగళవారం నేలకొండపల్లి లోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం నందు ఘనంగా నిర్వహించారు. దేవాలయం లోని ఆదిశంకరాచార్యుల విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. లలితా సహస్రనామం, సౌందర్య లహరి పారాయణం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉత్తరేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ చంద్రమూళి, గ్రామ ప్రముఖులు జక్కేపల్లి పాపయ్య, జ్వాలయ్య, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, ఆలయ అర్చకులు శివయ్య. ఉషారాణి, వేదమ్మ, పావని, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## 83,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

### సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఏటీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా సుమారు 83,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం 168 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 56 కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరిందని, ముఖ్యంగా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో అధికంగా ధాన్యం వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం గ్రేడింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రైస్ మిల్లర్ల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించడంతో పాటు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, కూలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని పిలుపునిచ్చారు. ధాన్యాన్ని తాలు, తడి లేకుండా శుభ్రంగా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, మిల్లుల కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# వినియోగదారులకు నాణ్యమైన లక్ష్యం

### క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

### టిజిఎన్పీడీసీఎల్ కర్నాటి వరుణ్ రెడ్డి

**కొత్తగూడెం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయన విస్తృతంగా పర్యటించారు. జిల్లాలో సాగుతున్న వివిధ విద్యుత్ అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. పర్యటనలో భాగంగా తొలుత ఇల్లందు మండలం, ఒడ్డుగూడెం గ్రామంలోని నూతన పౌల్ట్రీ ఫామ్‌ను సీఎండీ సందర్శించారు. అక్కడ నూతన విద్యుత్ కనెక్షన్ పొందిన లబ్ధిదారుడు వీరభద్రరావుతో మాట్లాడారు. విద్యుత్ కనెక్షన్ పొందే ప్రక్రియలో సిబ్బంది పనితీరు, పనులు జరిగిన విధానంపై ఆరా తీశారు. వినియోగదారుడు సంతృప్తి వ్యక్తం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. టేకులపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ఆయన పర్యవేక్షించారు. వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నాణ్యమైన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపట్నంలో మొట్టమొదటిసారిగా నిర్మితమవుతున్న జిల్లా స్టోర్స్ ప్రాంగణాన్ని సీఎండీ సందర్శించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ పర్యటన సందర్భంగా జిల్లాలోని విద్యుత్ పరిస్థితిపై ఉన్నతాధికారులతో చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ మహేందర్, కొత్తగూడెం డివిజనల్ ఇంజనీర్, ఎంఆర్టీ డీఈ, ఏఏఓ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్పష్టమైన ప్రణాళికతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించడానికి చర్యలు

### జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఈ విద్యా సంవత్సరం జరిగిన ప్రగతిని సమీక్షించుకొని స్పష్టమైన ప్రణాళికతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి అన్నారు. జిల్లా విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తో ఈరోజు కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జరిగిన సంవత్సరాంత సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం లో జరిగిన ప్రగతిని మరియు లోటుపాట్లను సమీక్షించుకొని వచ్చే విద్యా సంవత్సరం ఉన్నతమైన ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యాశాఖలో జరిగే వివిధ కార్యక్రమాలైన పాఠశాల వారి విద్యార్థుల నమోదు, మూతబడిన పాఠశాలను తిరిగి తెరిపించడం, అదేవిధంగా గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి నమోదులో మార్పు, పిల్లల ఆధార్ మరియు అపార్ పరిస్థితి, ప్రతి పాఠశాల మౌలిక వసతుల లభ్యత మొదలగు అంశాలపై ప్రస్తుత స్థితిని తెలియజేస్తూ వచ్చే విద్యా సంవత్సరానికి ఎటువంటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని పని చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న మరమ్మతులు మరియు నిర్మాణ పనులపై కూడా ఆయా ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులతో కలిపి సమీక్ష చేశారు. ఈ సంవత్సరం ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్, ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాలలను సందర్శించిన వివరాలు మొదలగు వాటిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి చూపించి ఈ సంవత్సరం ఫలితాలను బేరీజు వేసుకొని వచ్చే సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పిల్లలు వేసవి సెలవులలో అభ్యసన ప్రక్రియకు దూరం కాకుండా ఉండటానికి వారికి 45 రోజులు పాటు ఎటువంటి రాత పనిని ఇవ్వాలో దిశా నిర్దేశం చేస్తూ పిల్లలందరూ ఈ రాత పనిలో నిమగ్నం అయ్యే విధముగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దానికై ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థుల్లో అభ్యసన లోపం లేకుండా చూడాలని కోరారు. వివిధ మండలాల్లో భవిత భవనాల నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి పాఠశాలలు పునః ప్రారంభం నాటికి పిల్లలకి అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్ కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, బాలిక విద్యా కోఆర్డినేటర్ జే. అన్నామని, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రమాదాల బారిన పడకుండా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి

### నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో మంగళవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కాన్ఫరెన్స్ హాలు లో అధికారులతో సమావేశమయ్యారు. ముందుగా విధులు నందు ఉత్తమ ప్రతిభను కనబరిచి రివార్డులను అందుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. అదే విధంగా పలు కేసులలో సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు. వేసవి కాలం సెలవుల దృష్ట్యా దొంగతనాలు జరగకుండా గస్తీని పెంచి పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాధిత మహిళలకు అండగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిఆర్బీ సీఐ సర్వయ్య , సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రాము, ఏవో మంజ్యా నాయక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజారవాణా వ్యవస్థను స్తంభింపచేయాలి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



న్యాయమైన డిమాండ్ల పరిస్కారంకోసం ఆర్టీసీ కార్మికు 21 అర్ధరాత్రి నుంచి చేపడుతున్న సమ్మె పాలకులకు గుణపాఠం కావాలని, ప్రజారవాణా వ్యవస్థను పూర్తిగా సంబింపజేస్తేనే ప్రభుత్వం దిగివస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు డిపోలనుంచి ఒక్కబస్సు బయటకు వెళ్లకుండా ఉద్యోగులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమ్మె శాంతియుతంగా, సంపూర్ణంగా జరిగేలా సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు కృషి చేయాలనీ కోరారు.

# విశ్వబ్రాహ్మణులను ముక్కలు చేసి చూపడం ప్రభుత్వ కుట్ర

## రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామమూర్తి డిమాండ్.

*కారేపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ సామాజిక వర్గాన్ని అవమానపరిచే రీతిలో గణాంకాలను విడుదల చేయడాన్ని విశ్వకర్మ రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామమూర్తి తీవ్రంగా ఖండించారు.బుధవారం మండల కేంద్రమైన కారేపల్లి పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మండల విశ్వకర్మ /విశ్వబ్రాహ్మణ సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల నాయకులు వేములూరి కోటాచారి లు సంయుక్తంగా మాట్లాడుతూ విశ్వకర్మలపై అనుసరిస్తున్న ప్రభుత్వ విధానాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.సిబి గ్రూపులో సీరియల్ నంబర్ 21లో ఉన్న ఖివిశ్వబ్రాహ్మణ/విశ్వకర్మఖి అనే చట్టబద్ధమైన కుల నామాన్ని పక్కన పెట్టి,కేవలం వృత్తుల వారీగా జనాభాను ముక్కలు చేసి చూపడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఇది విశ్వకర్మల అస్తిత్వాన్ని దెబ్బతీసి, కులాన్ని బలహీనపరిచే కుట్ర అని ఆయన ఆరోపించారు. ఇతర కులాల పేర్లను మాతృభాషలో గౌరవప్రదంగా పేర్కొంటూ, విశ్వబ్రాహ్మణులను మాత్రం గోల్డ్ స్మిత్,బ్లాక్ స్మిత్, బ్రాంజ్ స్మిత్ అంటూ ఆంగ్ల పదాలతో విడగొట్టి చూపడం భాషా వివక్షే కాకుండా,సామాజిక వర్గ గౌరవాన్ని కించపరచడమేనని మండిపడ్డారు.ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన అంకెల్లో పారదర్శకత లేదని,ఒకవేళ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే గ్రామాల వారీగా సర్వే చేసిన లబ్ధిదారుల పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సర్వే రికార్డులలో వృత్తి పేరును తొలగించి, ఖివిశ్వబ్రాహ్మణ/విశ్వకర్మఖి అనే కుల నామాన్ని పునరుద్ధరించాలని, విడివిడిగా చూపిన ఐదు వృత్తుల గణాంకాలను ఏకం చేసి పూర్తి జనాభా వివరాలను అధికారికంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో నిర్వహించే ఏ గణన అయినా కుల నామాలతోనే జరగాలని స్పష్టం చేశారు.ఈ పోరాటం కేవలం అంకెల కోసం మాత్రమే కాదు, విశ్వకర్మల ఆత్మగౌరవం కోసమని,ప్రభుత్వం త్వరగా స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికే నిర్వహించిన సర్వేను ఉపసంహరించుకొని నూతనంగా విశ్వకర్మ పేరుతో సర్వే చేసి తమ జాతీయలను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాయకులు అద్దంకి వీరభద్రచారి,పోలోజు ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి.

## వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్.

*ఏన్కూరు,ఏప్రిల్ 21, ప్రభాతవార్త :*

ఉపాధి హామీ కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి అని వ్యవసాయ కా ర్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రమైన ఏన్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రజా ప రిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఇన్చార్జి ఎంపీ డీవో తుమ్మలపల్లి కృష్ణ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశా రు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్ మాట్లాడుతూ..వీబీజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని..మండలంలో ఎర్రటి ఎండల్లో కష్టపడి ఉపాధి కూలీలు పనిచేస్తున్న గత మూడు నెలల నుం డి ఉపాధి పనులు జరుగుతున్న..ఇప్పటి వరకు ఉపాధికూలీలకు ప్లేస్లిప్పులు కానీ..డబ్బులు కానీ రాలేదని..కావున వెంటనే ఉపాధి కూలీలకు డబ్బులు చె ల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉపాధి కూలీలకు వేతనాలు అందకపో వడంతో..ఇల్లు గడవక ఆర్థిక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆయన తె లిపారు.రెక్కాడితే కానీ డొక్కాడని ఉపాధి కూలీలకు వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిరక్ష్య వైఖరిని అనుసరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆ యన డిమాండ్ చేశారు.మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పు నరుద్ధంచాలని..ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రో జ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ చట్టాన్ని రద్దు చేయాలని..లేదంటే ఉ పాధి కూలీలతో కలెక్టర్ కార్యాలయమును ముట్టడిస్తామని ఆయన హెచ్చ రించారు.ఉపాధి పని జరిగే ప్రదేశాలలో ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పిం చాలని..వడదెబ్బతో మరణించిన ఉపాధి కూలీలకు పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను గాలి వదిలేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశా రు.వెంటనే ప్రభుత్వం స్పందించి ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు ఇవ్వా లని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం డివిజన్ కమిటీ సభ్యు లు దొంత బోయిన నాగేశ్వరరావు,పణితి కుటుంబరావు,జొన్నలగడ్డ బాబు, మద్దెల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ భరోసా అమలు చేయాల్సిందే

## వీబీజీ రాంజీ తో పనికి దూరమవుతున్న పేదలు

*కారేపల్లి: ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటూ ఆశ చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భరోసా కల్పించడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం సింగరేణి మండలంలో ఉపాధి పని నిర్వహిస్తున్న ప్రదేశాలలో వ్యకాస సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూఉపాధి హామీ జాబ్‌కార్డులు కలిగి భూమిలేని 22లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదికి అరకొరగా అమలు చేశారని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీజీ రాంజీ తో పేదలు ఉపాధి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ లో ప్రతి సారీ నిధులు తగ్గించుకుంటూ వస్తుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు పరచి, విబిజీరాంజీ బిల్లుగా మార్పు చేసి కేంద్రం 60!!నిధులు విడుదల చేసి మిగిలిన 40!! నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరాయించాలని చెప్పటం సరి కాదన్నారు. యూపీఏ1 ప్రభుత్వం 2005లో చేసిన చట్టాన్ని యధార్థంగా కొనసాగించాలని ఆయన. డిమాండ్ చేశారు. ఎండల వేడి తీవ్రతతో ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతున్నారని, పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటో పద్ధతిని ఎత్తివేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పని ప్రదేశంలో టెంటు, మంచినీళ్లు మెడికల్ కిట్టు తదితర వసతులు కలిపించాలన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధి హామీ పని ప్రదేశాల్లో చేపట్టిన సర్వేలో వెలుగులోకి వచ్చిన సమస్యలనీ పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్ష కార్యదర్శులు యనమనగండ్ల రవి,కేసగాని ఉపేందర్,నాయకులు పాసిని నాగేశ్వరరావు, చల్లా మల్లమ్మ, షేక్ సైదులు, కరపటి అరుణ, మద్దెల నాగయ్య, అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పనుల్లో నకిలీ హాజరుకు చెక్.

**ఉపాధి పనుల్లో..ముఖ గుర్తింపు విధానం అమలు.**

**పని ప్రదేశాల వద్దే కూలీలకు ఎఫ్.ఆర్.ఎస్ హాజరు.**

**ఏన్కూరు మండలంలో 11,514 జాబ్ కార్డులు..**

**7,200 మంది కూలీలు.**

**కూలీ ఫోటోను ఈ కేవైసీతో సరిపోల్చి హాజరు ఇవ్వాలి.**

**పని ప్రారంభం..ముగింపు సమయంలో ఫోటోలు ఉండాలి.**

**అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటాం.**

*ఏన్కూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :*

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో..అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎ న్ని చర్యలు తీసుకున్న..నిధుల దుర్వినియోగం ఆగడం లేదు.ఉపాధిహామీ ప థకంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం మరిన్ని సాంకేతిక మార్పులు అమలు చేస్తోంది.ఇప్పటికే ఆన్ లైన్ హాజరు విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం..ఇప్పుడు నకిలీ హాజరు నమోదును పూర్తిగా నివారిం చేందుకు ముఖగుర్తింపు ఆధారిత హాజరు(ఎఫ్.ఆర్.ఎస్)విధానాన్ని అమలు లోకి తీసుకొచ్చింది.మార్చి రెండో తేదీ నుంచి ఈ కొత్త యాప్ ద్వారా..ఉపాధి కూలీల హాజరు నమోదు జరుగుతోందని అధికారులు తెలిపారు.హాజరు న మోదు సమయంలో కూలీ ఫోటోను తీసి..ఈ కేవైసీ ప్రక్రియలో పొందు పరి చిన ఫోటోతో సరిపోల్చి ఒకే వ్యక్తి అయితేనే హాజరు నమోదు అవుతుంది. దీంతో ఇతరుల స్థానంలో హాజరు వేసే అవకాశాలు పూర్తిగా తగ్గనున్నాయి.

**నూతన యాప్ తో పర్యవేక్షణ కట్టు దిట్టం..**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద..పనిచేసే కూలీ లకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా హా జరును తప్పనిసరి చేసింది.గత ఏడాది ఆగస్టు నుంచి ఎన్.ఎం.ఎం.ఎస్ యా ప్ ద్వారా మండలంలోని కూలీల ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేశారు.అనంత రం నూతన యాప్ ను క్షేత్ర సహాయకులు..పంచాయతీ కార్యదర్శులు..మేట్ల కు అందు బాటులోకి తీసుకు వచ్చారు.ప్రస్తుతం అదే యాప్ ద్వారా కూలీల హాజరు నమోదు చేస్తున్నారు.

**గతంలో వెలుగులోకి వచ్చిన అక్రమాలు..**

మండలంలో 25 గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 11,514 జాబు కార్డులు ఉండగా..7,200 మంది కూలీలు నమోదయ్యారు.ప్రస్తుతం 5,300 యాక్టివ్ జాబ్ కార్డులు ఉండగా..సుమారు 700 మంది కూలీలు పనులకు హాజరవు తున్నారు.గతంలో పలు గ్రామాలలో ఒకరికి..బదులు మరొకరు పనులకు హా జరై మస్టర్లు వేయడం..నిధులు గోల్ మాల్ ఘటనలు కూడా చోటు చేసుకు న్నాయి.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కొత్త యాప్ ను ప్ర వేశపెట్టింది.



**హాజరు నమోదు విధానం ఇలా..**

పని ప్రదేశానికి చేరుకున్న క్షేత్ర సహాయకులు ముందుగా యాప్ లో పని..ఐడి ఎంపిక చేసి..మస్టర్ లో ఉన్న పేర్లకు అను గుణంగా కూలీల ఫోటోలను తీసి నమోదు చేస్తారు. ఈకేవైసీ ఫోటోతో సరిపోలినప్పుడే హాజరు నమోదు అ వుతుంది.అలాగే పని ముగిసిన తరువాత కూలీలందరి గ్రూప్ ఫోటోను మరో సారి తీసి యాప్ లో అప్ లోడ్ చేస్తారు.ఈ విధంగా రెండు దశల్లో ఫోటోలు తీ సి..ముఖ గుర్తింపు ద్వారా హాజరు నమోదు చేస్తున్నారు.ఎఫ్.ఆర్.ఎస్ హాజ రు నమోదుతో కూలీలకు డబ్బులు చెల్లింపు సమయంలో పూర్తి పారదర్శకత ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు.**

**ఉపాధి హామీ పథకం ఏపీవో..**

చిత్తలూరి సూరయ్య.ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడితే ఎవరిని ఉపేక్షి ంచబోమని అధి కారులు హెచ్చరిస్తున్నారు.పనులకు రాకపోయినా..వచ్చినట్లు చూపించడం.. పాత పనులను..కొత్తగా నమోదు చేయడం వంటి అవకతవకలు గుర్తిస్తే సం బంధిత ఫీల్డ్ అసిస్టెంట్ల వద్ద నిధుల రికవరీతోపాటు కేసులు నమోదు చేసి..చ ట్ట పరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## గరికపాడు లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

*వైరా రూరల్, ఏప్రిల్ 21, ప్రభాత వార్త:*



వైరా మండలం గరికపాడు లో సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మి శ్రీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఐలూరు సత్యనారాయణ రెడ్డి, కోట ఆదాము, గోసు రాధాకృష్ణ, బిల్లర్ నరసింహారావు ,మాజీ ఎంపిటిసి శీలం ఆదినారాయణ రెడ్డి వార్డ్ మెంబర్స్ గోసపల్లి కొండ మరియు నాయకులు పొట్లపల్లి శ్రీను కోట ఏసు పాపిరెడ్డి, నరేష్ రెడ్డి మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకాన్ని కాపాడుదాం వ్యవసాయ కార్మిక సంఘం

**కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత**

*కామేపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*



వ్యవసాయ కార్మిక సంఘంకామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో జి. రవీందర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పకడ్బందీగా అమలు చేయాలని,ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని,వి బి జి రామ్ జి బిల్లును తక్షణమే రద్దు చేయాలని,పాత పద్ధతుల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రెండు పూటల ఫోటోలు రద్దు చేయాలని,200 రోజులు పని దినాలు కల్పించాలని, కనీస వేతనం రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని కోరారు.కొలతలతో సంబంధం లేకుండా మేట్ల లను కొనసాగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య,మండల కమిటీ సభ్యులు ఎస్కే హుస్సేన్, ఏపూరి అచ్చయ్య, లింగమూర్తి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

*కామేపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం కొత్తలింగాల విద్యుత్ సబ్ స్టేషన్ లో బుధవారం విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక సదస్సు నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. కామేపల్లి, రఘునాథపాలెం సబ్ డివిజన్ల పరిధిలోని వినియోగదారులు, రైతులు తమ సమస్యలను నేరుగా ఫోరం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## టిబి ముక్త అభియాన్‌లో భాగంగా ఆరోగ్య శిబిరం

*ఆత్మకూర్ ప్రభాతవార్త ఏప్రిల్ 21*



ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 99 రోజుల ప్రణాళికలో భాగంగా కొత్తగట్టు, మల్కాపేట గ్రామాల్లో క్షయ వ్యాధి నిర్మూలన కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో 56 మంది సాధారణ వైద్య పరీక్షలు చేయించుకోగా, 19 మందికి రక్తపోటు, 10 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. పాత క్షయ రోగులుగా గుర్తించిన 2 మందిని పరిశీలించారు. మొబైల్ ఎక్స్‌రే యంత్రంతో 32 మందికి ఎక్స్‌రేలు తీసి అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యుడు నర్సింగరావు, ఆరోగ్య సహాయకులు ఖలీం, జునేద్, సాంబయ్య పాల్గొన్నారు. గ్రామ సర్పంచులు శ్రీజ, పద్మ, సహాయక నర్సులు యెల్లమ్మ, ఉమ, ఎక్స్‌రే సాంకేతిక నిపుణుడు ప్రభాకర్, కార్యదర్శులు కళ్యాణి, రాజు, ఆశా కార్యకర్తలు లత, నాగమణి, సంధ్యలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ 2026 లో షైన్ ప్రభంజనం

*ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో 95.23, 95.22 పర్సన్టైల్స్ సాధించి కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు అందజేయడం జరిగిన షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, అరూరి కవిత, మూగుల రమేష్‌లు సంయుక్తంగా తెలియజేశారు. సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈ మేయిన్స్, అడ్వాన్స్‌లు మరియు నీట్లలో వారు అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్‌లో అందించడం జరుగుతుందని




తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పర్సన్టైల్ సాధించిన 2. 595.23 (260310378274), 25.95.22 (260310461749), 94.51 (260310231876), 5. !! 94.233 (210831), 3.92.38 (260310551812). 2.592.11 (260310590178), 2. 92.09 (260310265638) 3. 291.44 (260310495024) విద్యార్థులను అభినందించడం జరిగింది. వీరితో పాటుగా 28 మంది విద్యార్థులు 85.0 పర్సెన్టైల్ పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ శ్రీ. మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ మరియు మోటివేషన్‌తో సాధారణ విద్యార్థులను కూడా మెరికలు తిరిగి విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలన ఈ విజయాలు సాధించారని వారు పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన మా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఫార్మసీ కళాశాల అధ్యాపకులను అభినందించిన వీసీ

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల 'బెస్ట్ ఫార్మసీ కళాశాల'గా ఏప్రిల్ 18వ తేది హైదరాబాద్‌లోని ప్రైమ్ 9ప్లస్ మీడియా సంస్థ నుంచి



'ఎక్సెలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు" కు ఎంపికైనట్లు ఈ అవార్డు ను హైదరాబాద్‌లో 18వ తేదిన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును ప్రిన్సిపాల్ జే.కృష్ణవేణి అందుకున్నారు. వైస్ ఛాన్సలర్‌ను మర్యాద పూర్వకంగా మంగళవారం కలిసారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి బోధనా, బోధనేతర సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో పాటు డీన్‌ఆచార్య ఎన్.ప్రసాద్, ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య స్వరూపరాణి, డాక్టర్ షాయెద ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వద్ధామ రెడ్డి పిలుపుతో ఆర్టీసీలో హై టెన్షన్

**ప్రభుత్వం లో మొదలైన అలజడిచర్చల ప్రక్రియ మొదలుపెట్టిన ప్రభుత్వం**

*ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నిన్నటి వరకు జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన సమ్మె నోటీస్ కు ఎటువంటి జవాబు చెప్పని ప్రభుత్వం అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్టు మంగళవారం మధ్యాహ్నం ప్రకటన చేయడంతో అటు యాజమాన్యంలో, ఇటు ప్రభుత్వ ప్రభుత్వంలో అలజడి మొదలైంది. తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే బుధవారం తెల్లవారి జాము నుండి జరిగే ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఎక్కడి బస్సులు అక్కడే ఆపాలని అశ్వద్ధామ రెడ్డి నాయకత్వం లోని జేఏసీ పిలుపునివ్వడంతో ప్రభుత్వం చర్చలకు శ్రీకారం చుట్టింది. ఈ చర్చలు మంగళవారం రాత్రి వరకు జరిగిన ఎటువంటి పురోగతి లేకపోవడంతో కార్మికులు బుధవారం తెల్లవారుజాము నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మరియు అశ్వద్ధామ రెడ్డి నాయకత్వాలని జాయింట్ యాక్షన్ కమిటీలు తెలియజేశాయి. ఏది ఏమైనా ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లైన 1) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 2) కార్మిక సంఘాలను అనుమతించాలని, 3) 2021, 2025 పిఆర్సీలను వెంటనే ప్రకటించాలని , 4) 2017 పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, 5) రిటైర్ అయిన కార్మికుల ఇవ్వవలసిన ఏరియర్స్ ను గ్రాడ్యుటీని మరియు వారికి రావాల్సిన డిఏ ఏరియాస్ ను వెంటనే చెల్లించాలని, 5) విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ప్రైవేటు విద్యుత్ బస్సులను వెంటనే ఎత్తివేయాలని, 6) కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర అంశాలతో నేడు ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కార్మికుల సమ్మెకు సిద్ధమయ్యారు.



## సమ్మెలోకి ఆర్టీసీ కార్మికులు నేటి తెల్లవారుజాము నుంచి బస్సులు బంద్

**తక్షణమే కార్మిక సమస్యలు పరిష్కరించాలి ఆర్టీసీ జేఏసీ**

*ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

చర్చల పేరుతో తాత్సారం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేటి తెల్లవారుజాము నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు ఆర్టిసి జేఏసీ ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చేముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలలో 1) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2) కార్మిక సంఘాలను అనుమతించాలని, 3) 2021, 2025 పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని, 4) విద్యుత్ బస్సులను ప్రభుత్వ కొనుగోలు చేయాలని, 5) ఆర్టీసీ కార్మికులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని, 6) ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో అనేకమంది కార్మికులను డిపో, డిపోలు మార్చడానికి వెంటనే మానుకోవాలని జేఏసీ డిమాండ్ చేస్తుంది. పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తోంది. ప్రస్తుతం చర్చలు నడుస్తున్నాయని చర్చలు విఫలమైతే సమ్మె తప్పదని జాక్ నాయకులు తెలియజేస్తున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ ఓ సర్పంచ్

**కూడలి ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు**

*కారేపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

రహదారుల ప్రధాన మార్గాలు గ్రామాల్లో ప్రదేశాల్లో వేసవిలో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చల్లని నీరు అందించే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ విశ్వనాథపల్లి గ్రామ సర్పంచ్



ఇస్లావత్ రాజులు అన్నారు. సింగరేణి మండల పరిధిలోనే కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీ ఓ సర్పంచులు మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో ప్రజలు త్రాగునీటి కోసం చలివేంద్రాల అవసరం ఎంతో ప్రాధాన్యసంతరించుకుంటుందన్నారు. కారేపల్లి క్రాస్ రోడ్ లో వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొమ్మల ధనమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరావు, వార్డు సభ్యులు ముఖర్జీ, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ ప్లీనరీకి ప్రతీ గడప నుంచి కదిలిరావాలి

**ఉద్యమ ఆకాంక్షాలను సాధించేందుకు నడుం బిగించాలి**

**టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు పిలుపు**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

హైద్రాబాద్ లో జరగనున్న తెలంగాణ జన సమితీ ప్లీనరీ కి ప్రతీ వాడ, ప్రతీ ఇంటి నుంచి ఉద్యమకారులు కదిలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు పిలుపు నిచ్చారు. మే12వ



తేదీహైదరాబాదులో జరగనున్న టీజేఎస్ 4వ ప్లీనరీ ని విజయవంతం చేయాలని కోరుతూ టీజేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తకొత్తూరు గ్రామం నందు ప్లీనరీ పోస్టర్ ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో గోపగాని శంకరరావు మాట్లాడుతూ మాట్లాడారుటీజేఎస్ ప్లీనరీ విజయంతం కోసం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని చెప్పారు. ప్లీనరీ జయప్రదం ను కోరుతూ గ్రామాలలో విస్తుతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. ఉద్యమ ఆకాంక్షలను సాధించేందుకు నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. ప్రజాస్వామిక తెలంగాణను నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని చెప్పారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పై నిరంతరం పోరు సాగించనున్నట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ రాజకీయాలకు వేదికగా నిలిచిన టీజేఎస్ ప్లీనరీ తరువాత మరింత బలోపేతం కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, మండల నాయకులు తీగ రాములు, పి.ధనమూర్తి, మల్సూర్, ఆంజనేయులు, యాకయ్య, వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని పరిరక్షించాలి..

**వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులుయర్రా శ్రీనివాసరావు**

**ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా**

*కూసుమంచి, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త) :*

కేంద్రంలో ప్రభుత్వం కొనసాగిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బిజి రాంజీ బిల్లు తీసుకువచ్చి ఉపాధి కూలీలకు తీవ్రనష్టం జరుగుతుందని దేశ ప్రజలందరూ ఉపాధిహామీ చట్టాన్ని పరిరక్షి ంచుకోవాలని, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు వ్యవసాయ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విబిజి రాంజీ బిల్లు కారణంగా కేంద్ర ప్రభుత్వం బాధ్యతల నుండి వైదొలిగి రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు కేటాయించాలని షరతులు విధిస్తూ భవిష్యత్తులో ఈ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని ఇప్పటికే ఉపాధి పనులకు కేవలం 69 వేల కోట్ల కేటాయించి చేతులు దులుపుకుందని దీని కారణంగా కోట్లాదిమంది వ్యవసాయ కూలీలకు పని దొరకడం లేదని గతంలో కొనసాగినటువంటి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని కేంద్ర బడ్జెట్లో 3లక్షల కోట్లు కేటాయించి 200 రోజులు పని కల్పించాలని రోజుకి 800కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000 ఇస్తానన్న వాగ్దానం అమలు చేయడం లేదు. వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇంతవరకు పింఛన్లు పెంచలేదని, మహిళలకు రూ.2,500 పథకం అమలు చేస్తామని నేటికి నోచుకోలేదని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి పని 120 రోజులు నిర్వహిస్తామని రోజు కూలి 400 ఇస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం నేటికీ అమలు కావడం లేదు. ఉపాధి హామీ కరువు పనుల బిల్లులు జనవరి నుంచి నేటి వరకు మూడు నెలలు దాటిన కూలీలకు డబ్బులు మంజూరు కాలేదు దీని ఫలితంగా పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో అర్ధ ఆకలితో జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిత్తూరు వెంకన్న, మండల ఉపాధ్యక్షులు శీలం గురుమూర్తి, మండల నాయకులు రెడ్డిమల్ల వెంకటయ్య, కందుల బాబు, జువ్వాజి శీను, కర్ణబాబు కాస్తాల వీరబాబు, ఎర్రబోయిన వీరస్వామి, గుగలోత్ నాగేశ్వరరావు, ఎస్ కే బాబు, హరిలాల్, రూప్లా నాయక్, కృష్ణంరాజు, జయరాజు, వీరస్వామి, అబ్బులు, ఇరుగు వెంకన్న, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు బిక్కసాని గంగాధర్, నాయకులు ఉడుగు వెంకన్న, సీతారామయ్య, వెన్ను ఉపేందర్, పుష్పమ్మ, వెంకటమ్మ, ఉప్పమ్మ, లక్షి ్మ ,ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## భూ వివాదాల పరిష్కారంలో సువర్ణాధ్యాయం..

**కుసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్‌సర్వే(ఎల్‌పిఎం),**

**భూధార్ నెంబర్ల కేటాయింపుభూమి హక్కులకు శాశ్వత భరోసా**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

*కూసుమంచి, ఏప్రిల్ 21 (ప్రభాతవార్త) :*

రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని ఆ భూమిపై హక్కు స్పష్టంగా ఉన్నప్పుడే అతని జీవితం భద్రంగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆ హక్కును సర్వే మ్యాప్‌తో, భూధార్ నెంబర్‌తో శాశ్వతంగా నిర్ధారించినపుడే రైతుకు ధైర్యం, కుటుంబానికి భరోసా, భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను సమూలంగా బలోపేతం చేస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి నారాయణపేట జిల్లా కొస్గి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అనే నిబంధనను భూభారతి చట్టంలో పొందుపరిచామని అదే విధంగా ఎవరైనా స్వచ్ఛందంగా వారి ఆస్తులకు సంబంధించిన సర్వే సర్టిఫికేట్ కు కూడా దరఖాస్తు చేసుకొని దృవీకరించుకోవచ్చన్నారు. ఇందులో భాగంగా భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ ఉండాలన్న నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నామన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కుసుమంచి మండలంలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ చేసి చారిత్రాత్మకమైన అడుగు వేశామని అన్నారు. సర్వేమ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ అయిన సందర్భంగా మంత్రి స్పందిస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కుసుమంచి మండలంలోని గట్టు సింగారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 156/ఇ/1 లోగల ఒక ఎకరా నాలుగు గుంటల భూమిని నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామానికి చెందిన చెందిన భాగం కిషన్‌రావు అనే రైతు అదే గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వరరావుకు విక్రయిస్తున్న సందర్భంగా తన భూమి హద్దులతో కూడిన మ్యాప్ ను జతచేసి కూసుమంచి తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. దీనికి సంబంధించి (భూ కమత పటము1, భూధార్ నెంబర్ 795జీసీహెచ్డీసీయూపీజే7హెచ్వో) ను తహశీల్ధార్ కేటాయించడం జరిగింది. ఇదే విధానాన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేవిధంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకతను తీసుకొచ్చిందని తెలిపారు. ప్రతి భూమికి ఖచ్చితమైన సర్వే మ్యాప్, ప్రత్యేక భూధార్ నెంబర్ కేటాయించడం ద్వారా యాజమాన్యంపై ఎలాంటి సందేహాలకు తావు లేకుండా చేస్తోందని భూభారతి పోర్టల్ ద్వారా ఈ సేవలను ప్రజలకు సులభంగా అందుబాటు లోకి తీసుకువచ్చిందన్నారు. సర్వే విషయంలో పాత విధానాలకు స్వస్తి చెప్పి అధునాతన రోవర్లను వినియోగిస్తూ కచ్చితత్వంతో సర్వే పూర్తిచేయిస్తున్నామని తెలిపారు.



## విద్యార్థులకు ఇంట్లో ఉన్నామనే భావన కలగాలి

**ఎంపీడీవో యం. యర్రయ్య వెల్లడి వసతి**

**గృహాలలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపీడీవో**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు ఇంట్లో ఉన్నామనే భావన కలిగేలా సౌకర్యాలు కల్పించాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. స్టోర్ గదులను సందర్శించారు. కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. వసతి గృహంలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యత విషయంలో రాజీపడొద్దని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వసతి గృహాలను సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమాధికారులు నరేందర్ రెడ్డి, మున్నీబేగం తదితరులు పాల్గొన్నారు.

